ఆదివారం
23-06-2024

విజయవాడ ప్రచురణ

సంపుటి : 73, సంచిక : 2

పేజీలు : 8, వెల: రూ.6.00

Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com

స్థాపితం : 1952

# విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

అక్షరాక్షరం అభ్యుదయం


## నేపాల్‌కు భారత్ సహా 8 మంది రాయబారులు

**ఖాట్మండు:** నేపాల్ కేబినెట్ ఎనిమిది మంది రాయబారులను నామినేట్ చేసింది. వీరిలో భారత నుంచి లోకదర్శన్ రెజిమి ఉన్నారు. రాయబారి శంకర్ శర్మను ఈనెల 6న రీకాల్ చేసిన విషయం తెలిసిందే. సీపీఎన్-యూఎంఎల్ కేబినెట్ నిర్ణయం మేరకు నేపాల్ మాజీ సీఎస్, బ్రిటన్‌కు రాయబారి న్యూఢిల్లీలో బాధ్యతలు చేపడతారు. 2021లో షేర్ బహదూర్ దూబా ప్రభుత్వం నియమించిన 11 దేశాల రాయబారులను ప్రభుత్వం రీకాల్ చేసింది. రాయబారుల నామినేషన్లకు సంబంధించిన నిర్ణయాన్ని న్యాయశాఖ మంత్రి పదం గిరి శుక్రవారం ప్రకటించారు.

## వైసీపీ కేంద్ర కార్యాలయ కట్టడాల కూల్చివేత

- చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు : జగన్ ట్వీట్
- అనకాపల్లి వైసీపీ కార్యాలయానికి నోటీసులు

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి :** నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయ కట్టడాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారు ఝాము నుంచి సీఆర్డీఏ అధికారుల నేతృత్వంలో ఏడు ప్రొక్లెయినర్లు, బుల్డోజర్లతో నిర్మాణంలో ఉన్న భవనాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు. తాడేపల్లి సీతారామ నగరంలో రెండతస్తుల నిర్మాణ దశలో ఈ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. వైసీపీ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ... వాటిని సీఆర్డీఏ బేఖాతరు చేసిందని వైసీపీ ఆరోపిస్తోంది.ఉదయం 5.30 గంటల నుంచే సీఆర్డీఏ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేశారు. ఈ కూల్చివేతలను వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీ నేతలు సైతం విధ్వంస పాలన మొదలైందని విమర్శించారు. అటు అక్రమ కట్టడాల్లో నిర్మించినందునే సీఆర్డీఏ అధికారులు కూల్చివేసినట్లుగా టీడీపీ నేతలు బదులిస్తున్నారు. ఇరిగేషన్ భూమిని ఆక్రమించి, అనధికారికంగా వైసీపీ కడుతున్న పార్టీ నిర్మాణాన్ని కూల్చివేసినట్లు పేర్కొన్నారు. తాడేపల్లిలో 2 ఎకరాల ఇరిగేషన్ భూమి వైసీపీ కార్యాలయానికి కేటాయించుకున్నారు. రెండు ఎకరాల్లో భవనాలు కట్టి, మిగిలిన 15 ఎకరాలు అన్యాక్రాంతం చేయనున్నారని ఆరోపిస్తున్నారు. టీడీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు

- మిగతా 2 లో

# హుందాగా నడుద్దాం

- 16వ శాసనసభాపతిగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడు హామీ
- సభ్యుల ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండాలి: చంద్రబాబు
- భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండకూడదు: పవన్‌కల్యాణ్
- వైసీపీ సభ్యుల గైర్హాజరు

**విశాలాంధ్ర బ్యూరో- అమరావతి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా తన వంతు కృషి చేస్తానని, దీనికి సభ్యులంతా సహకరించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. 16వ శాసనసభాపతిగా సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి శనివారం అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించారు. ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ తదితరులు సభాపతి స్థానంలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తనను ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా అసెంబ్లీలో సభ్యులంతా తమ ప్రాంత సమస్యలు చర్చించేందుకు అవకాశం ఇస్తానని హామీ ఇచ్చారు. కాగా, స్పీకర్ ఎన్నిక కార్యక్రమానికి వైసీపీ సభ్యులు గైర్హాజరయ్యారు.

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న అయ్యన్నపాత్రుడుకు నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన ఒకసారి ఎంపీగా పనిచేశారు. పదిసార్లు నర్సీపట్నం నుంచి పోటీచేసి ఏడుసార్లు గెలిచారు. ఇప్పటివరకూ ఐదు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 42 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నారు. దీంతో ఆయన నిబద్ధత, నిజాయతీ, పార్టీ పటిష్టతకు, కార్యకర్తల రక్షణ విషయంలో రాజీలేని పోరాటనేతగా పార్టీలో గుర్తింపు పొందిన అయ్యన్నకు స్పీకర్ పదవి ఇచ్చి చంద్రబాబు గౌరవించారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం

- మిగతా 2 లో

### తెలుగు గడ్డ రుణం తీర్చుకుంటా : చంద్రబాబు

శాసనసభ సంప్రదాయాలను వికృత పోకడలతో గత ప్రభుత్వం దెబ్బతీసి గౌరవసభను కౌరవసభగా మార్చిందని, అయ్యన్నపాత్రుడు దీనిని ఆదర్శవంతమైన సభగా తీర్చిదిద్దుతారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల్లో సీనియర్ శాసనసభ్యులు, బీసీ నేతగా గుర్తింపు ఉన్న అయ్యన్నను శాసనసభ అధ్యక్ష పదవిలో చూడటం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. నాటి సభలో సమస్యలపై మాట్లాడటానికి ప్రతిపక్ష సభ్యులకు మైక్ ఇవ్వలేదన్నారు. దూషణలు, బూతులు, వెకిలి చేష్టలతో సభ విలువలను దెబ్బతీశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సభలో దాడికి పాల్పడటంతో పాటు నీచంగా మాట్లాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని గుర్తు చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే ప్రజలు కూటమికి ఘన విజయం

- మిగతా 2 లో

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసు సూత్రధారి సంజీవ్

- బీహార్ పోలీసుల ముమ్మర గాలింపు
- మరో కీలక నిందితుడు రవి అత్రీ అరెస్టు

**న్యూఢిల్లీ:** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్-యూజీ ప్రవేశపరీక్ష 2024లో ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసులో ఇప్పటివరకు మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14 మందిని బీహార్ పోలీసులు అరెస్టు చేశారు. వీరందరినీ విచారించగా ఓ వ్యక్తి పేరు ప్రధానంగా వినిపించింది. అతడే సంజీవ్ ముఖియా. ఈ లీకేజ్ రాకెట్ వెనుక ప్రధాన కుట్రదారు అతడేననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై బీహార్ పోలీసు ఆర్థిక నేరాల విభాగం దర్యాప్తు చేస్తోంది. ఈ రాకెట్‌లో సంజీవ్ ముఖియా పాత్ర గురించి అధికారికంగా వెల్లడించనప్పటికీ... అతడే ప్రధాన కుట్రదారు అని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రశ్నపత్రం మొదట అందింది సంజీవ్‌కేనని తెలుస్తోంది. ఓ ప్రొఫెసర్ ద్వారా పేపర్ తీసుకొని... రాకీ అనే వ్యక్తికి ఇచ్చినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా పాట్నాలోని ఓ బాయ్స్ హాస్టల్‌ను అద్దెకు తీసుకుని అందులో 25 మంది విద్యార్థులకు వసతి కల్పించినట్లు సమాచారం. వారందరికీ లీకైన పేపర్ ఇచ్చి ప్రిపేర్ చేయించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ పేపర్ లీక్ వ్యవహారం బయటపడిన తర్వాత మే 6

- మిగతా 2 లో

### పరీక్షల సంస్కరణలకు కమిటీ
కేంద్రం నిర్ణయం

2లో

## పత్రికలతోనే ప్రపంచ అధ్యయనం

- చీకట్లు చీల్చే వెలుగు రేఖ విశాలాంధ్ర: సీపీఐ తెలంగాణ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- వామపక్షాలు సోషల్ మీడియా వినియోగించాలి: రామకృష్ణ
- వైభవంగా విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం

**విశాలాంధ్ర-విజయవాడ:** అన్ని రంగాల్లో ప్రపంచ విజ్ఞానాన్ని అధ్యయనం చేయించేది పత్రికలేనని వక్తలు అన్నారు. విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 72వ వార్షికోత్సవం విజయవాడ చంద్రం బిల్డింగ్స్‌లో శనివారం వైభవోపేతంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎప్పుడు ప్రజాస్వామ్యానికి అన్యాయం జరిగినా, అలాగే నిరంకుశత్వాన్ని ప్రశ్నించటానికి పుట్టిన వామపక్ష పత్రిక విశాలాంధ్ర అన్నారు. తాను ఇక్కడ ఓనమాలు

- మిగతా 2 లో

### రాజధానికి వైద్య విద్యార్థిని రూ.25 లక్షల విరాళం

- పోలవరం ప్రాజెక్టుకు మరో లక్ష
- అమరావతికి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవి నియామకం

**విశాలాంధ్ర బ్యూరో- అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైద్య విద్యార్థిని వైష్ణవి విరాళం అందించారు. ఏలూరు జిల్లా ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ.లక్ష చొప్పున ముఖ్యమంత్రికి చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ.లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని

- మిగతా 2 లో

## అతిశి జలదీక్ష వద్ద బీజేపీ రభస

### నాపై దాడి చేసేందుకు వచ్చారు : ఆప్ మంత్రి ఆరోపణ

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని నగరంలో నీటి సంక్షోభాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జల వనరుల శాఖ మంత్రి అతిశి చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష వేదిక వద్ద బీజేపీ శ్రేణులు రభస సృష్టించాయి. శనివారం బీజేపీ నిరసనకారుల బృందం నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ఊపుతూ, దీక్షకు అంతరాయం కలిగించిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపించింది. అయితే ఈ నిరాహార దీక్ష ఒక రాజకీయ డ్రామా అని బీజేపీ పేర్కొంటూ, నిరసనకారులను సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు, బస్ మార్షల్స్ అని, ఆప్ ప్రభుత్వం వారి ఉద్యోగాల నుంచి తొలగించిందని తెలిపింది. దక్షిణ ఢిల్లీలోని భోగల్‌లో శుక్రవారం నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించిన అతిషి మాట్లాడుతూ తనపై దాడి చేసేందుకు కొందరు వ్యక్తులు నిరాహార దీక్ష స్థలానికి వచ్చారని అన్నారు. అయితే తాను గాంధీజీ బోధించిన సత్యాగ్రహ మార్గంలోనే నడుస్తున్నానని, అలాంటి వాటికి భయపడనని చెప్పారు. 'ఇలాంటి చర్యల వల్ల ఈ నిరాహార దీక్షను ఆపబోనని

- మిగతా 2 లో






### ఇదీ లోకం!

## నీట్ పరీక్ష రద్దు చేయాలి

- మోదీ ప్రభుత్వ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు సరికాదు
- విజయవాడ ధర్నాలో రామకృష్ణ

**విశాలాంధ్ర- విజయవాడ:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంపై సీపీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. సీపీఐ విజయవాడ నగర సమితి అధ్వర్యంలో స్థానిక లెనిన్ సెంటర్‌లో శనివారం ధర్నా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు, ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నా...కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. నీట్ పరీక్ష రద్దు చేసి రాబోయే రోజుల్లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మరలా నీట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇది 24 లక్షల మంది విద్యార్థుల సమస్య అన్నారు. కేంద్రం తక్షణం స్పందించి నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి...బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం పదేళ్లుగా ప్రతిపక్షాలను బ్లాక్‌మెయిల్ చేయటమే పనిగా

- మిగతా 2 లో

# సునీతా విలియమ్స్‌కు తప్పని తిప్పలు

**వాషింగ్టన్:** సాంకేతిక సమస్యల కారణంగా చాలామార్లు వాయిదాపడిన తర్వాత భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెట్టారు. ఆమెతో పాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న ఐఎస్ఎస్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వారి తిరుగు ప్రయాణానికీ సమస్యలు తలెత్తాయి. దీంతో ల్యాండింగ్ వాయిదా పడింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ ఈ రోదసి యాత్ర చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో భూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ప్రకటించగా... ఇప్పుడు మరోసారి వాయిదా పడింది. కొత్త తేదీని ఇంకా వెల్లడించలేదు. అన్నీ అనుకూలిస్తే జులై 2న వీరి తిరుగు ప్రయాణం ఉండొచ్చని నాసా అంచనా వేస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ- నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్ ఇది. ఈ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత యాత్ర. ప్రయోగం సమయంలోనూ దీనికి అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్-కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు ఎదురై వీరి అంతరిక్ష యానం చాలామార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. అయితే, రోదసిలోకి వెళ్లిన తర్వాత కూడా కాస్త ఆలస్యంగా ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది. సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర. గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈసారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయింది.

## ప్రముఖ హాలీవుడ్ నటుడు డొనాల్డ్ మృతి

**న్యూయార్క్:** హాలీవుడ్ ప్రముఖ నటుడు డొనాల్డ్ సదర్లాండ్ (88) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మయామిలో మృతిచెందారు. హాలీవుడ్ విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న డొనాల్డ్ సదర్లాండ్ ఎన్నో చిత్రాలలో నటించారు. దాదాపు 60 ఏళ్ల పాటు హాలీవుడ్ సినీ పరిశ్రమకు సేవలందించిన డొనాల్డ్ మృతికి హాలీవుడ్ నటులే కాకుండా... భారతదేశానికి చెందిన నటీనటులు కూడా సంతాపం ప్రకటించారు. ఈ జాబితాలో బాలీవుడ్ నటి కరీనా కపూర్, సౌత్ హీరోయిన్ సమంత ఉన్నారు. తాజాగా కరీనా కపూర్, సమంత తమ ఇన్‌స్టా స్టేటస్‌లో డొనాల్డ్ సదర్లాండ్ మృతికి సంతాపం ప్రకటించారు. డొనాల్డ్ సదర్లాండ్ 17 జులై 1935న సెయింట్ జాన్, న్యూ బ్రున్స్‌విక్‌లోని సెయింట్ జాన్ జనరల్ హాస్పిటల్‌లో జన్మించారు. పూర్తి పేరు డోనాల్డ్ మెక్‌నికోల్ సదర్లాండ్. కెనడా అత్యంత గౌరవనీయమైన నటులలో ఒకరిగా ఆయన పేరు గడించారు. 'ది డర్టీ డజన్ (1967), కెల్లీస్ హీరోస్ (1970)' వంటి చిత్రాలు డొనాల్డ్ సదర్లాండ్‌కు నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. అలాగే ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు ఆయన నటనకు వరించాయి. డొనాల్డ్ సదర్లాండ్ మృతి పట్ల హాలీవుడ్ ప్రముఖులతో పాటు కెనడియన్ ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సంతాపం ప్రకటించారు.

## నీట్ పరీక్ష రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకుందని రామకృష్ణ ధ్వజమెత్తారు. ఈ పద్ధతిని మోదీ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ వెనుక తేజస్వీయాదవ్ ఉన్నారంటూ ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. ప్రతిపక్షాలు, పార్లమెంట్, చివరికి న్యాయస్థానాలపైనా మోదీకి గౌరవం లేదన్నారు. ఎవరూ కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదంటూ ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్రమంగా జైలులో పెట్టారని చెప్పారు. కేజ్రీవాల్ ఎవరి వద్దా డబ్బులు తీసుకోలేదని, ఆయన ఖాతాలో డబ్బులు పడలేదని, ఆయన వద్ద డబ్బులు లేవని తెలిసినా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

**విద్యార్థుల భవిష్యత్‌తో బీజేపీ వ్యాపారం: కోటేశ్వరరావు**

సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో 706 వైద్య కళాశాలలు, 329 దంత వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ద్వారా బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నదనే విషయం బయటపడిందన్నారు. ప్రశ్నపత్రాన్ని రూ.30 లక్షలకు అమ్మేశారని చెప్పారు. దీంతో అర్హతలేని వారిని అందలం ఎక్కించే అవకాశం ఇచ్చారని విమర్శించారు. నీట్ పరీక్ష రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. నీట్ నిర్వహణలో అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర న్యాయవిచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడే సమయంలో నీట్ పరీక్ష ఫలితాలు విడుదల చేయటం, 21 మందికి ఒకే పరీక్షా కేంద్రంలో 720 మార్కులు రావటం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. దేశాల మధ్య యుద్ధాలు ఆపగలిగే మోదీ...మన దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీలను ఆపలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పి.జమలయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు పాల్గొన్నారు.

**కక్షసాధింపు మంచిది కాదు: రామకృష్ణ**

ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలకు ఎవరు పాల్పడినా తప్పేనని రామకృష్ణ అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు డిమాండ్ చేస్తూ సీపీఐ విజయవాడ నగర సమితి నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఆయన తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం కూల్చివేయటంపై స్పందించారు. ప్రజావేదిక కూల్చివేతతో పరిపాలన ప్రారంభించిన జగన్‌మోహన్‌రెడ్డి విధానాన్ని ప్రతిఒక్కరూ తప్పుబట్టారని చెప్పారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంలో మాజీ సీఎం జగన్‌ను గౌరవించాలని చంద్రబాబు చెప్పడం శుభపరిణామమన్నారు. కక్ష సాధింపుతో ప్రభుత్వాలు వ్యవహరించటం ఏమాత్రం మంచిది కాదన్నారు. నియమనిబంధనలు పాటించాలన్నారు. తెల్లరుజామున వెళ్లి కూల్చేయాల్సిన పని లేదన్నారు. ముందుగా నచ్చజెప్పి... నోటీసులు ఇచ్చి తరువాత చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంత ఇలాంటి పొరపాట్లు చేయకుండా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైసీపీ కేంద్ర కార్యాలయ కట్టడాల కూల్చివేత

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు మేరకు సీఆర్డీఏ అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. మరోవైపు విశాఖలోని వైసీపీ కార్యాలయానికి అధికారులు నోటీసులు జారీజేశారు. విశాఖ ప్రాంతంలోని ఎండాడ, రాజులపాలెం, అనకాపల్లిలో అనుమతులు లేకుండా వైసీపీ కార్యాలయాలను నిర్మించారంటూ జనసేన ఫిర్యాదులు చేసింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయ కట్టడాల కూల్చివేత ప్రాంతాన్ని మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు తదితరులు పరిశీలించారు.

**చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారు : జగన్**

వైసీపీ కేంద్ర కార్యాలయం కూల్చివేతపై ఆ పార్టీ అధినేత జగన్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు దిగారన్నారు. తన దమనకాండను మరో స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, దాదాపు పూర్తయిన కార్యాలయాన్ని కూల్చివేశారన్నారు. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేశారని, ఐదేళ్ల పాలన ఎలా ఉండబోతుందనే దానికి ఈ ఘటన ద్వారా హింసాత్మక సందేశమిచ్చారని తెలిపారు. బెదిరింపులకు, కక్ష సాధింపు చర్యలకు భయపడేదీ లేదన్నారు. ప్రజల తరపున, ప్రజల కోసం గట్టి పోరాటం చేస్తామని వివరించారు. చంద్రబాబు దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని జగన్ ట్వీట్ చేశారు.

## రూ.25 లక్షల విరాళం

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయమని చంద్రబాబు అన్నారు. నేటి యువతకు వైష్ణవి స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటుకున్న వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తిదాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వైష్ణవితో పాటు ఆమె తండ్రి అంబుల మనోజ్‌ను చంద్రబాబు అభినందించారు.

## తెలుగు గడ్డ రుణం తీర్చుకుంటా : చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

అందించడంతో పాటు పెద్ద బాధ్యత అప్పగించారు. అందువల్ల ప్రత్యర్థి పార్టీలకు చెందిన శాసనసభ సభ్యులను ఎగతాళి చేసి అవమాన పరచకూడదని సభలోని సభ్యులకు చంద్రబాబు సూచించారు. చట్టసభలకు రావడం అరుదైన అవకాశం. ఎన్నుకున్న ప్రజలకు ఏం చేయాలో గుర్తుపెట్టుకోవాలి. గెలిచి వచ్చిన మనందరిపై పవిత్రమైన బాధ్యత ఉంది. చట్టసభల్లో సభ్యుల ప్రవర్తన సరిగా ఉండాలి. మనం మాట్లాడే విషయాలన్నీ రాష్ట్రమంతా చూస్తుంది. నేను 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను...నాకొచ్చినన్ని అవకాశాలు తెలుగురాష్ట్రాల్లో ఎవరికీ రాలేదు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశాను.15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత శాసనసభ లాంటి నిర్వహణ తీరును ఇంతవరకు చూడలేదన్నారు. రాష్ట్రంలో గౌరవంగా బతికే ప్రతి ఆడబిడ్డపై సోషల్ మీడియాలో నీచంగా పోస్టులు పెట్టారు. ఎంతోమంది ఆడబిడ్డలు ఆ బాధ తట్టుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. అలాంటి వ్యక్తులు, నేతలు, పార్టీ రాష్ట్రానికి అరిష్టమని ప్రజలు భావించి వారిని చిత్తుగా ఓడించారు. గతంలో నాకు, రాష్ట్రంలోని మహిళలకు జరిగిన అవమానం మరెవరికీ జరగనివ్వను. నా జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటాను. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు గడ్డపై పుట్టి రుణం తీర్చుకుంటానని చంద్రబాబు అన్నారు. ప్రజాజీవితాన్ని మార్చే శక్తి ప్రభుత్వ విధానాలకు ఉంటుంది. ఆ విధానాలకు రూపకల్పన చేసేది మన చట్టసభలే. మనం రాజధాని కట్టుకోవాలి... పోలవరం పూర్తిచేసుకోవాలి. నదుల అనుసంధానం చేసుకోవాలి...పెట్టుబడులు రావాలి...యువతకు ఉద్యోగాలు రావాలి. బడుగులకు న్యాయం చేయాలి. ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలని చెప్పారు.

# 'కనిష్క' పేలుడుపై దర్యాప్తు కొనసాగుతోంది: కెనడా

**అట్టావా:** భారత్, కెనడా మధ్య దౌత్య వివాదాలు కొనసాగుతున్న వేళ కెనడా దిద్దుబాటు చర్యలకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా నో ఫ్లై జాబితా నుంచి తొలగించాలంటూ ఇద్దరు ఖలిస్థానీ వేర్పాటువాదులు చేసిన అభ్యర్థనను ఫెడరల్ కోర్టు ఆఫ్ అప్పీల్ తిరస్కరించింది. 39 ఏళ్ల క్రితం జరిగిన ఎయిరిండియా ఫ్లైట్ 182 కనిష్క బాంబు దాడి కేసులో దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతుందని ఆ దేశ అధికారులు తెలిపారు. 1985 జూన్ 23న మాంట్రియల్-న్యూదిల్లీ ఎయిర్ ఇండియా కనిష్క విమానం లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో దిగడానికి 45 నిమిషాల ముందు పేలిపోయింది. పేలుడుతో మొత్తం 329 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించారు. వారిలో ఎక్కువ మంది కెనడాలో నివసిస్తున్న ఇండో-కెనడియన్లు ఉన్నారు. రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ డేవిడ్ టెబౌల్ మాట్లాడుతూ దీనిని అతిపెద్ద ఉగ్రవాద చర్యగా పేర్కొన్నారు. ఘటనలో మృతి చెందిన కెనడియన్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు సుదీర్ఘంగా కొనసాగుతోందన్నారు. కనిష్క విషాద ఘటన జరిగి 39 ఏళ్లు అయిన సందర్భంగా స్మారక సభను నిర్వహిస్తున్నట్లు కెనడాలోని ఇండియా కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల జ్ఞాపకార్థం ఈ నెల 23న సాయంత్రం ఆరున్నర గంటలకు వాంకోవర్‌లోని స్టాన్లీ పార్క్‌కు చెందిన సెపర్లీ ప్లే గ్రౌండ్‌లోని ఎయిర్ ఇండియా మెమోరియల్ వద్ద సంతాప సభ ఉంటుందని తెలిపింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సంఘీభావం తెలపాలని ప్రవాస భారతీయులను కోరింది.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసు సూత్రధారి సంజీవ్

(మొదటిపేజీ తరువాయి)

నుంచి సంజీవ్ కన్పించకుండా పోయాడు. అతడి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

బీహార్‌లోని నలందా జిల్లా నాగర్‌సోనా ప్రాంతానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రికల్చర్ కాలేజీలో పనిచేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటు వేశారు. ఆ కేసులో కొన్నాళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్‌సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరాడు. గతంలోనూ అనేక ప్రభుత్వ పరీక్షల పేపర్ లీక్ కేసుల్లో ఇతడి పేరు బయటకువచ్చింది. సంజీవ్ కుమారుడు శివ్ కుమార్‌కు కూడా ఈ నేరాల్లో పాత్ర ఉంది. వృత్తిరీత్యా వైద్యుడైన శివ్... బీహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టై ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. వాస్తవానికి అతడి అసలు పేరు సంజీవ్ సింగ్. భార్య మమతా దేవీ భుతాకర్ గ్రామ పంచాయతీ ముఖియాగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి స్థానికులు ఇతడిని కూడా ముఖియాగా పిలుస్తున్నారు. సంజీవ్ భార్య 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లోక్ జనశక్తి పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మే 5న నీట్ యూజీ పరీక్ష జరిగింది. అదే రోజున బీహార్ పోలీసులకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. దాంతో ఈ పేపర్ లీక్ వ్యవహారం బయటపడిందని పోలీసు వర్గాలు తెలిపాయి. నీట్ ప్రశ్నపత్రాన్ని ఓ గ్యాంగ్ లీక్ చేసిందని జార్ఖండ్‌కు చెందిన సెంట్రల్ ఏజెన్సీ నుంచి ఫోన్ వచ్చింది. నిందితులు ఉపయోగించిన కారు వివరాలు తెలిశాయి. దీంతో వెంటనే కారును ట్రాక్ చేసి ముఠా సభ్యులను పట్టుకున్నాం. ఆ తర్వాత తీగ లాగితే ఈ కుంభకోణం బయటపడింది. పేపర్ లీక్ చేసినందుకు నిందితులు ఒక్కో అభ్యర్థి నుంచి రూ.30 లక్షలు-రూ.50 లక్షలు వసూలు చేశారు. ఇందులో బీహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉన్నాడు' అని పోలీసువర్గాలు వెల్లడించాయి.

**రవి అత్రీ అరెస్టు**

నీట్ పేపర్ లీక్‌లో కీలకంగా వ్యవహరించిన మరో నిందితుడు రవి అత్రీని ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇతడు సంజీవ్ ముఖియాకు సన్నిహితుడు. నోయిడాకు చెందిన ఇతడు పేపర్ లీక్‌లో మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సమాచారం. రవి గతంలోనూ పేపర్ లీకేజీ కేసులో అరెస్టయ్యాడు. వైద్య విద్య ప్రవేశ పరీక్ష కోసం రాజస్థాన్‌లోని కోటాలో ఇతడు కోచింగ్ తీసుకున్నాడు. 2012లో పరీక్ష పాసై రోహ్‌తక్ కాలేజీలో సీటు సంపాదించాడు. అయితే నాలుగో సంవత్సరం పరీక్షలు రాయకుండా వచ్చేశాడు. అప్పటి నుంచి 'ఎగ్జామ్ మాఫియా' గ్యాంగ్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నాడు. విద్యార్థుల స్థానంలో నకిలీ వ్యక్తులను పంపించి పరీక్ష రాయించడం వంటి నేరాలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు.

## 'సముద్ర' సహకారాన్ని పెంచుకుందాం

### ఒప్పందాలపై భారత్-బంగ్లాదేశ్ సంతకాలు

**న్యూదిల్లీ:** తమ మధ్య సహకార బంధాన్ని మరింత పటిష్ఠ పర్చుకోవాలని భారత్, బంగ్లాదేశ్ సంకల్పించాయి. భవిష్యత్ విజన్‌తో సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటన క్రమంలో కొన్ని కీలక ఒప్పందాలు జరిగాయి. బ్లూ ఎకానమీ, సముద్ర క్షేత్రాల్లో సహకారాన్ని పెంచుకునే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. డిజిటల్ సహకారం, హరిత భాగస్వామ్యం ఒప్పందాలనూ చేసుకున్నాయి. రైల్వే కనెక్టివిటీకి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయి. 'కొన్ని రంగాల్లో సహకారం కోసం విజన్ సిద్ధమైంది. రెండు దేశాల యువతకు ప్రయోజనం ఉండేలా హరిత, డిజిటల్, బ్లూ ఎకనామీ, అంతరిక్ష రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని నిర్ణయించాం' అని భారత ప్రధాని మోదీ ఒక ప్రకటన చేశారు.

**నమ్మకమైన మిత్రదేశం భారత్: షేక్ హసీనా**

భారత్‌ను బంగ్లాదేశ్‌కు నమ్మకమైన మిత్రదేశంగా, ప్రాదేశిక భాగస్వామిగా షేక్ హసీనా వర్ణించారు. భారత్‌తో సంబంధాలకు తామెంతో విలువ ఇస్తామన్నారు. 1971లో యుద్ధం నాటి నుంచి రెండు దేశాల మధ్య బంధం ఏర్పడిందని చెప్పారు. బంగ్లాదేశ్ విమోచనం కోసం భారత్ గణనీయ తోడ్పాటుకు కృతజ్ఞులమన్నారు. 1971 యుద్ధ అమరవీరులకు నివాళులర్పించారు. భద్రత, వాణిజ్యం, అనుసంధానం, ఉమ్మడి నదుల జలాల వాటా, విద్యుత్, ఇంధనం, ప్రాంతీయ, బహుపాక్షిక సహకారం వంటి అనేక రంగాల్లో సహకారాన్ని పెంచుకునే దిశగా సమావేశాలు ఫలప్రదంగా సాగినట్లు చెప్పారు.

## పత్రికలతోనే ప్రపంచ అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

దిద్ది జీవన ప్రస్థానాన్ని ప్రారంభించానని గర్వంగా చెప్పారు. దళితులు, మహిళలు, కార్మికులకు అండగా ఈ పత్రిక నిలుస్తోందన్నారు. కొత్త పంథాలో పత్రికను నడిపించటానికి కృషి చేయాలని సూచించారు. పరిశోధనాత్మక జర్నలిజంపై దృష్టి పెట్టాలన్నారు.

విశాలాంధ్ర ఎడిటోరియల్ బోర్డు చైర్మన్, సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు వేసిన గట్టి పునాదుల కారణంగా విశాలాంధ్ర ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నిలబడిందన్నారు. పత్రికను అణచివేయాలని జగన్ లాంటి నియంత ఎంత ప్రయత్నించినా వెనక్కు తగ్గలేదన్నారు. దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత విశాలాంధ్రపై ఉందన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనే విధానంతో ఆర్ఎస్ఎస్, బీజేపీ ఉన్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టి ముందుకు వెళ్లాల్సిన బాధ్యత వామపక్షాలపై ఉందన్నారు. సోషల్ మీడియాను బూతు పురాణంగా కొన్ని రాజకీయ పార్టీలు మార్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్ష సంస్థలు సోషల్ మీడియాను సక్రమైన మార్గంలో విస్తృతంగా వినియోగించేందుకు కృషి చేయాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సాంస్కృతిక పునరుజ్జీవనం, సాంస్కృతిక వికాసం, తెలుగు భాషాభివృద్ధికి విశాలాంధ్ర ఎంతో కృషి చేసిందన్నారు. 72వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక నిర్దేశించుకున్న కర్తవ్యాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ ముందు తరాలు కూడా విశాలాంధ్ర పత్రికను దిగ్విజయంగా నడిపిస్తాయనే నమ్మకం తనకుందన్నారు. ప్రభుత్వాల నుంచి పత్రికకు రావాల్సి బకాయిలను రాబట్టేందుకు పత్రిక యాజమాన్యం కృషి చేస్తోందని తెలిపారు. అంకిత భావంతో పని చేస్తున్న విశాలాంధ్ర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విజ్ఞాన సమితి కోశాధికారి జి.ఓబులేసు మాట్లాడుతూ దిల్లీలో వడదెబ్బకు ప్రజలు చనిపోతుంటే కశ్మీర్‌లో ప్రధాని యోగా చేయటం వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వస్తున్న వార్తలను ఎలా అర్థం చేసుకోవాలని సందేహం వ్యక్తం చేశారు. విశాలాంధ్ర పత్రికను అన్ని వర్గాల ప్రజలు చదివేలా చేయటానికి ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేయాలని సూచించారు. ఎందరో మహానుభావులు విశాలాంధ్ర కోసం కష్టపడ్డారని, ఫ్యాక్షనిస్టుల మానసిక స్థితి ఎలా ఉంటుందో, గ్రామీణ ప్రజల జీవన శైలి ఎలా ఉంటుందనే అంశాలను లోతుగా పరిశీలించి కథనాలు రాసేవారని గుర్తు చేశారు. ఈ పత్రికలో వచ్చే సంపాదకీయాలను ఇతర పత్రికల వాళ్లు ఆసక్తిగా చదివేవారని గుర్తు చేశారు.

విశాలాంధ్ర దినపత్రిక సంపాదకులు ఆర్వీ రామారావు మాట్లాడుతూ జర్నలిస్టులను తయారు చేసిన కర్మాగారం విశాలాంధ్ర అన్నారు. అంతర్జాతీయ వార్తలు, మహిళల కోసం ప్రత్యేక పేజీని ముందుగా ఏర్పాటు చేసింది విశాలాంధ్ర అని గుర్తు చేశారు. మద్దుకూరి చంద్రశేఖరరావు, ఏటుకూరి ప్రసాదరావు, సి.రాఘవాచారి, మోటుకూరి హనుమంతరావు తదితరులు చేసిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కూనంనేని సాంబశివరావును విశాలాంధ్ర విజ్ఞాన సమితి యాజమాన్యం దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యవర్గ సభ్యులు పెన్మెత్స దుర్గాభవాని, మల్లికార్జునరావు పాల్గొన్నారు. విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ్‌రెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు పి.చంద్రనాయక్, కోశాధికారి ఆర్.పిచ్చయ్య జర్నలిజం గొప్పదనాన్ని వివరిస్తూ గేయాలు ఆలపించారు. ఈ సభకు వామపక్ష మేధావులు, నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్రలో పని చేస్తున్న ఐదుగురు ఉత్తమ జర్నలిస్టులను కూనంనేని సాంబశివరావు, కె.రామకృష్ణ విశాలాంధ్ర విజ్ఞాన సమితి యాజమాన్యం తరపున ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్టుల వివరాలు... ఎన్వీ రమణ (మార్కాపురం), ఎస్వీఎస్ ప్రసాద్ (లింగపాలెం), ఆజాద్ (వినుకొండ), రాఘవరావు (ధర్మవరం), ఎస్.ఎస్.భాస్కర్ (విజయవాడ సెంట్రల్ డెస్క్).

# పరీక్షల సంస్కరణలకు కమిటీ

## కేంద్రం నిర్ణయం

**న్యూదిల్లీ:** నీట్, యూజీసీ-నెట్ వివాదం నేపథ్యంలో దేశంలో పరీక్షల నిర్వహణపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల సంఘాల అధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ పెరిగింది. దీంతో తప్పు అంగీకరించిన కేంద్రం... దిద్దుబాటు చర్యలకు ఉపకరించింది. నెట్, నీట్ వివాదం వేళ పరీక్షల్లో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఇస్రో మాజీ అధ్యక్షుడు కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తారని ప్రకటించింది. ప్రవేశపరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. కమిటీ సభ్యులుగా ఎయిమ్స్ దిల్లీ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె.రామమూర్తి, కర్మయోగి భారత్ సహ-వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటీ దిల్లీ డీన్ (విద్యార్థి వ్యవహారాలు) ప్రొఫెసర్ ఆదిత్య మిట్టల్, కేంద్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి గోవింద్ జైస్వాల్ ఉన్నారని తెలిపింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో పురోగతి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ వ్యవహారం దుమారం రేపిన క్రమంలోనే ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024ను కేంద్రప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లు అందుకున్నా... ప్రశ్నలు, జవాబులు లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. దోషులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించవచ్చు.

## నీట్ పేపర్ లీక్ కేసులో ఆరుగురి అరెస్టు

**డియోగఢ్:** నీట్ పరీక్షలో అవకతవకలతో సంబంధమున్న ఆరుగురిని జార్ఖండ్‌లోని డియోగఢ్‌లో బీహార్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఓ అధికారి శనివారం తెలిపారు. దేవీపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎయిమ్స్-డియోగఢ్ సమీపంలోని ఇంటి నుంచి వీరిని శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. 'బీహార్ పోలీసుల సమాచారం మేరకు వీరిని కస్టడీలోకి తీసుకున్నాం. ఆరుగురినీ బీహార్‌కు తరలించారు' అని ఎస్‌డీపీఓ (డియోగఢ్ సాదర్) రిత్విక్ శ్రీవాత్సవ చెప్పారు. ఝునూ సింగ్ అనే వ్యక్తి ఇంట్లో నిందితులు ఆశ్రయం పొందారని, వారిని పరంజీత్ సింగ్ అలియాస్ బిట్టు, చింటు అలియాస్ బల్దేవ్ కుమార్, కాజు అలియాస్ ప్రశాంత్ కుమార్, అజిత్ కుమార్, రాజీవ్ కుమార్ అలియాస్ కారూ, పంకు కుమార్‌గా డియోగఢ్ పోలీసులు గుర్తించారు. వీరంతా బీహార్‌లోని నలంద జిల్లా వాసులని వారు వెల్లడించారు.

**యూపీలో ఒకరిని ప్రశ్నించిన సీబీఐ**

యూజీసీ-నెట్ పేపర్ లీక్ కేసుతో సంబంధమున్న ఉత్తరప్రదేశ్‌లోని కుషినగర్‌కు చెందిన వ్యక్తిని సీబీఐ ప్రశ్నించిందని అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రంలోని ఓ భాగాన్ని సామాజిక మాధ్యమం టెలిగ్రామ్‌లో నిందితుడు ఉంచినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతనిని జిల్లాలోని పడ్రౌనా కోట్వాలికి తీసుకెళ్లి సీబీఐ ప్రశ్నించిందని అధికారులు వెల్లడించారు. నిందితుడు రాజస్థాన్‌లోని కోటాలో ఈ పరీక్ష కోసం శిక్షణ పొందినట్లు తెలిసింది. యూజీసీ-నెట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ సిఫార్సుల ఆధారంగా గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌ను సీబీఐ గురువారం నమోదు చేసింది.

## అతిశి జలదీక్ష వద్ద బీజేపీ రభస

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీకి చెప్పాలనుకుంటున్నాను. 28 లక్షల మంది దిల్లీ వాసులు తమ న్యాయమైన నీటి వాటాను పొందే వరకు ఈ నిరాహార దీక్ష కొనసాగుతుంది' అని అన్నారు. 'బీజేపీ పంపిన' వ్యక్తులు అతిశి నిరాహార దీక్షకు అంతరాయం కలిగించడానికి, శాంతియుత నిరసనను అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో పరిస్థితి తీవ్రమైందని ఆరోపించింది. ఆప్ నేతలు తెలిపిన వివరాల ప్రకారం... మంత్రి ఉదయం, సాయంత్రం రెండు గంటలపాటు వేదికపైనే గడిపి మిగిలిన సమయంలో వేదిక వెనుక ఉన్న గదిలో విశ్రాంతి తీసుకున్నారు. బీజేపీ నాయకుడు సచ్‌దేవ్ మాట్లాడుతూ 'మంత్రి అతిశి ఐదు నక్షత్రాల సత్యాగ్రహంలో ఉన్నారు. వేదికపై నాలుగు గంటలు కూర్చుని, వేదిక వెనుక ఎయిర్ కండిషన్డ్ గదిలో 18 గంటలు గడిపారు' అని ఆరోపించారు. అంతకుముందు, ఆమె 'జల సత్యాగ్రహ' నుంచి ఒక వీడియో సందేశంలో అతిశి మాట్లాడుతూ దిల్లీలోని 28 లక్షల మంది ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారని, హర్యానా నగరానికి ఎక్కువ నీటిని విడుదల చేసే వరకు తాను ఏమీ తిననని అన్నారు. యమునా నదిలో దిల్లీకి రావాల్సిన నీటి వాటాను హర్యానా విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ మంత్రి శుక్రవారం నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. శుక్రవారం హర్యానా రోజుకు 110 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీ) తక్కువ నీటిని విడుదల చేసిందని ఆమె చెప్పారు. ఒక ఎంజీడీ నీరు 28 వేల మందికి అందజేస్తుందని, 100 ఎంజీడీల నీటి కొరత వల్ల దిల్లీలో 28 లక్షల మందికి నీరు అందడం లేదని ఆమె అన్నారు. నీటి కోసం దిల్లీ పక్క రాష్ట్రాలపై ఆధారపడుతుందని జల మంత్రి అన్నారు.

## హుందాగా నడుద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అయ్యన్నపాత్రుడు బాధ్యతలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో 'ఈటీవీ'కి అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన నిబంధనల దస్త్రాన్ని కొట్టివేస్తూ ఆయన తొలి సంతకం చేశారు.

**భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండకూడదు: పవన్**

'ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ఆమోదం పొంది సభలో కొలువు తీరిన వారంతా శాసనాలు రూపొందించడానికే తప్ప ఉల్లంఘించడానికి కాదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఓ విధానం లేదా చట్టం మీద చర్చ సందర్భంగా విభేదించడం, వాదించడం, అర్థవంతంగా దాన్ని ప్రజలకు చెప్పడం, ఆమోదం పొందడం అనేవి ప్రజాస్వామానికి మౌలిక పునాదులు. విభేదించడం అంటే ద్వేషించడం కాదు... వాదించడం అంటే కొట్టుకోవడం కాదు... విభేదించడం, వాదించడం అనేవి చర్చను మరింత ఉన్నత దశకు తీసుకెళ్లేలా ఉండాలన్నారు. వైసీపీ నాయకులు విజయాన్ని తీసుకున్నంత సులభంగా ఓటమిని తీసుకోలేకపోయారు. అందుకే ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో చర్చించే శాసనసభకు రెండో రోజే హాజరు కాలేదన్నారు. ప్రజా సమస్యలు వినిపించేందుకు వేదిక అయిన గౌరవ శాసనసభను గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలు, బూతులతో అగౌరవపరిచింది. అందుకే ప్రజలు వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశారని చెప్పారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర పురోభివృద్ధిని ఆపేసింది. భాషా నియంత్రణ శాసనసభ నుంచే మొదలు కావాలి. గౌరవ స్పీకర్ ఆ బాధ్యత తీసుకోవాలి. భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండాల్సిన అవసరం లేదు. భాష మనుషులను కలపడానికి తప్ప విడగొట్టడానికి కాదు. భాష సమస్యలను పరిష్కరించడానికి తప్ప విద్వేషాలు రేపడానికి కాదు. ఎంతటి జటిలమైన సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించవచ్చు అని ఈ సభ నిరూపించాలి. సీనియర్ నేతగా ఉన్న వ్యక్తి స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉంది. ఇన్ని దశాబ్దాల్లో ఆయనలోని వాడి, వేడి, ఘాటైన వాగ్ధాటిని ప్రజలు చూశారు. ఇకపై ఆయన హుందాతనాన్ని రాష్ట్ర ప్రజలంతా చూస్తారు. చిన్నప్పుడు క్లాసులో అల్లరి చేసే పిల్లాడ్ని కట్టడి చేయడం కోసం లీడర్‌ను చేసేవారు. ఇప్పుడు అయ్యన్నపాత్రుడిని స్పీకర్ చేయడం కూడా అలాగే ఉందని పవన్ వ్యాఖ్యానించగా, సభలో నవ్వులు విరిశాయి. అనంతరం మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, వంగలపూడి అనిత, ఎన్ఎండీ ఫరూక్, కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, పితాని సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# THE VISAKHAPATNAM COOPERATIVE BANK LTD.,

(Regd. No. MSCS/CR/1101/2014) VISAKHAPATNAM (MULTI STATE COOPERATIVE URBAN BANK)

## BALANCE SHEET AS AT 31st MARCH 2024

| PARTICULARS | SCH. | As on 31-03-2024 (Current Year) | As on 31-03-2023 (Previous Year) |
|---|---|---|---|
| **CAPITAL AND LIABILITIES** | | | |
| Capital | 1 | 352 64 10 960.00 | 305 45 86 582.00 |
| Reserves & Surplus | 2 | 316 45 72 337.01 | 261 48 96 683.21 |
| Deposits | 3 | 4148 30 25 422.58 | 3924 82 31 318.97 |
| Borrowings (LTD Deposits) | 4 | 48 73 51 263.00 | 49 04 86 263.00 |
| Other Liabilities and Provisions | 5 | 250 12 50 429.46 | 283 99 74 106.69 |
| **TOTAL** | | **5116 26 10 412.05** | **4824 81 74 953.87** |
| **ASSETS** | | | |
| Cash and Balances with Reserve Bank of India | 6 | 33 46 77 230.00 | 33 27 13 791.00 |
| Balances with Banks and Money at Call and Short Notice | 7 | 187 34 93 271.05 | 164 25 12 809.30 |
| Investments | 8 | 1561 77 66 906.51 | 1427 01 25 480.11 |
| Advances | 9 | 3199 24 42 309.17 | 3052 81 63 282.59 |
| Fixed Assets | 10 | 34 82 75 913.29 | 29 23 86 419.64 |
| Other Assets | 11 | 99 59 54 782.03 | 118 22 73 171.23 |
| **TOTAL** | | **5116 26 10 412.05** | **4824 81 74 953.87** |
| Contingent Liabilities | 12 | 12 68 79 480.86 | 12 47 51 679.66 |

## PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31st MARCH 2024

| PARTICULARS | SCH. | As on 31-03-2024 (Current Year) | As on 31-03-2023 (Previous Year) |
|---|---|---|---|
| **I INCOME** | | | |
| Interest | 13 | 441 41 67 941.75 | 395 29 29 980.21 |
| Other Income | 14 | 12 94 47 292.88 | 11 78 07 973.89 |
| **TOTAL** | | **454 36 15 234.63** | **407 07 37 954.10** |
| **II EXPENDITURE** | | | |
| Interest | 15 | 264 73 10 140.67 | 238 44 55 211.25 |
| Operating Expenses | 16 | 65 62 59 215.72 | 59 48 23 062.26 |
| Provisions and contingencies | 17 | 36 21 30 890.20 | 36 01 05 400.00 |
| **TOTAL** | | **366 57 00 246.59** | **333 93 83 673.51** |
| **III PROFIT** | | | |
| Net Profit for the year | | 87 79 14 988.04 | 73 13 54 280.59 |
| Profit brought forward | | - | - |
| **TOTAL** | | **87 79 14 988.04** | **73 13 54 280.59** |
| **IV APPROPRIATIONS** | | | |
| Transfer to Statutory Reserves (25%) | | 21 94 78 747.00 | 18 28 38 570.00 |
| Transfer to Unforeseen Losses (10%) | | 8 77 91 499.00 | 7 31 35 428.00 |
| Transfer to Cooperative Education Fund (1%) | | 87 79 150.00 | 73 13 543.00 |
| Transfer to Cooperative Rehabilitation, Reconstruction & Development Fund (1%) | | 87 79 150.00 | 0.00 |
| Transfer to IFR | | 0.00 | 3 00 00 000.00 |
| Transfer to Bad debts reserve | | 0.00 | 5 00 00 000.00 |
| Transfer to Proposed Dividend | | 0.00 | 33 55 92 682.00 |
| Transfer to Other | | 0.00 | 5 24 74 057.59 |
| Balance Available after Statutory appropriations /Balance Carried to Balance Sheet | | 55 30 86 442.04 | 0.00 |
| **TOTAL** | | **87 79 14 988.04** | **73 13 54 280.59** |
| Significant Accounting Policies | 18 | | |
| Notes to Accounts | 19 | | |

*The schedules referred to above form an integral part of the Balance Sheet and Profit & Loss Account.*
*For and on behalf of the Board of Directors of The Visakhapatnam Cooperative Bank Ltd.*

**CH. Raghavendra Rao** *Chairman* — **G. Bhaskara Rao** *Sr. Vice-Chairman* — **U. Parvathi Devi** *Director* — **P.V.Narasimha Murthy** *Chief Executive Officer*

Date : 19th May 2024, Place : Visakhapatnam

**For M/s. KANAKAMAHALAKSHMI ASSOCIATES**
*Chartered Accountants*
**CA. Y.S. MURTY,** (FCA, DISA), *Partner*
FRN No. 001720S, Membership No. 201667
UDIN : 24201667BKCZWM7532

## SCHEDULES TO BALANCE SHEET AND PROFIT & LOSS ACCOUNT

| PARTICULARS | As on 31-03-2024 (Current Year) | As on 31-03-2023 (Previous Year) |
|---|---|---|
| **SCHEDULE 1 - SHARE CAPITAL** | | |
| **I) Authorised Capital** | | |
| Regular Members Rs. 1,00,00,000/- Shares of Rs. 500/- each | 500 00 00 000.00 | 500 00 00 000.00 |
| Associate Members & Nominal Members 1,00,000/- Shares of Rs. 5/- each | 5 00 000.00 | 5 00 000.00 |
| **II) Subscribed Capital** | | |
| i) Share Capital - Regular Members | 352 60 91 000.00 | 305 43 03 000.00 |
| ii) Share Capital - a) Associate Members | 3 19 960.00 | 2 83 582.00 |
| Total | **352 64 10 960.00** | **305 45 86 582.00** |
| **SCHEDULE 2 - RESERVES & SURPLUS** | | |
| I **Statutory Reserves** | | |
| Opening Balance | 166 39 84 994.26 | 116 46 70 503.07 |
| Additions during the year | 30 72 84 246.00 | 49 93 14 491.19 |
| Deductions during the Year | 0.00 | 0.00 |
| TOTAL (1) | **197 12 69 240.26** | **166 39 84 994.26** |
| II **Revenue and Other Reserves** | | |
| Opening Balance | 38 41 19 934.11 | 33 17 71 368.59 |
| Additions during the year | 15 45 46 853.35 | 7 61 62 765.52 |
| Deductions during the Year | 8 91 96 608.00 | 2 38 14 200.00 |
| TOTAL (II) | **44 94 70 179.46** | **38 41 19 934.11** |
| III **Balance in Profit & Loss account** | **74 38 32 917.29** | **56 67 91 754.84** |
| **GRAND TOTAL: ( I+II+III)** | **316 45 72 337.01** | **261 48 96 683.21** |
| **SCHEDULE 3 - DEPOSITS** | | |
| I **Demand Deposits** | | |
| i. From Banks | 0.00 | 0.00 |
| ii. From Others | 28 59 79 770.85 | 26 22 79 603.63 |
| | **28 59 79 770.85** | **26 22 79 603.63** |
| II **Savings Bank Deposits** | 740 28 16 993.07 | 750 97 76 652.64 |
| | **740 28 16 993.07** | **750 97 76 652.64** |
| III **Term Deposits** | | |
| i. From Banks | 0.00 | 0.00 |
| ii. From Others | 3379 42 28 658.66 | 3147 61 75 062.70 |
| | **3379 42 28 658.66** | **3147 61 75 062.70** |
| **GRAND TOTAL: ( I+II+III )** | **4148 30 25 422.58** | **3924 82 31 318.97** |
| **SCHEDULE 4 - BORROWINGS** | | |
| I Reserve Bank of India | 0.00 | 0.00 |
| II Other Banks | 0.00 | 0.00 |
| III Other Institutions & Agencies | 0.00 | 0.00 |
| IV Others (Long Term Deposits) | 48 73 51 263.00 | 49 04 86 263.00 |
| **GRAND TOTAL ( I+II+III+IV )** | **48 73 51 263.00** | **49 04 86 263.00** |
| **SCHEDULE 5 - OTHER LIABILITIES & PROVISIONS** | | |
| I Bills Payable | 1 96 66 899.07 | 7 70 44 159.95 |
| II Inter-Office Adjustment (Net) | 0.00 | 0.00 |
| III Interest Accrued | 4 83 42 246.00 | 4 03 09 851.00 |
| IV Others (Including Provisions) | 243 32 41 284.39 | 272 26 20 095.74 |
| **GRAND TOTAL: ( I+II+III+IV)** | **250 12 50 429.46** | **283 99 74 106.69** |
| **SCHEDULE 6 - CASH BALANCES** | | |
| I Cash on Hand | 28 26 77 230.00 | 28 09 13 791.00 |
| II Balance with Reserve Bank of India | | |
| a) In Current Account | 5 20 00 000.00 | 5 18 00 000.00 |
| b) In Other Accounts | 0.00 | 0.00 |
| **GRAND TOTAL: ( I+II)** | **33 46 77 230.00** | **33 27 13 791.00** |
| **SCHEDULE 7 - CURRENT DEPOSITS/ BALANCES WITH BANKS AND MONEY AT CALL AND SHORT NOTICE** | | |
| I Balances with Banks | | |
| a) In Current Account | 187 34 93 271.05 | 164 25 12 809.30 |
| b) In Other Accounts | 0.00 | 0.00 |
| II Money at Call and Short Notice | | |
| a) With Banks | 0.00 | 0.00 |
| b) With Other Institutions | 0.00 | 0.00 |
| **GRAND TOTAL: ( I+II)** | **187 34 93 271.05** | **164 25 12 809.30** |
| **Schedule 8 - Investments** | | |
| I Government Securities | 1197 75 04 981.61 | 1210 64 14 557.61 |
| II Other Approved Securities | 0.00 | 0.00 |
| III Shares | 87 93 213.00 | 2 51 08 363.00 |
| IV Debentures and Bonds | 0.00 | 0.00 |
| V Subsidiaries &/or Joint Ventures | 0.00 | 0.00 |
| VI Others | 363 14 68 711.90 | 213 86 02 559.50 |
| **GRAND TOTAL: ( I+II+III+IV+V+VI)** | **1561 77 66 906.51** | **1427 01 25 480.11** |
| **SCHEDULE 9 - ADVANCES** | | |
| I i. Bills Purchased and Discounted | 0.00 | 0.00 |
| ii. Cash credits, Overdrafts and Loans repayable on Demand | 1062 49 96 948.10 | 996 69 45 443.91 |
| iii. Term loans | 2136 74 45 361.07 | 2056 12 17 838.68 |
| | **3199 24 42 309.17** | **3052 81 63 282.59** |
| II i. Secured by Tangible assets | 3017 32 80 241.78 | 2961 25 28 666.14 |
| ii. Covered by bank/Government Guarantees | 0.00 | 0.00 |
| iii. Unsecured | 181 91 62 067.39 | 91 56 34 616.45 |
| | **3199 24 42 309.17** | **3052 81 63 282.59** |
| III i. Priority Sectors | 2277 84 17 053.37 | 2031 96 00 591.16 |
| ii. Public Sector | 0.00 | 0.00 |
| iii. Banks | 0.00 | 0.00 |
| iv. Others | 921 40 25 255.80 | 1020 85 62 691.43 |
| | **3199 24 42 309.17** | **3052 81 63 282.59** |

| PARTICULARS | As on 31-03-2024 (Current Year) | As on 31-03-2023 (Previous Year) |
|---|---|---|
| **SCHEDULE 10 - FIXED ASSETS** | | |
| I **Premises** | | |
| a **Land** | | |
| At Cost as on 01-04-2023 | 6 47 32 499.00 | 6 47 32 499.00 |
| Additions During the year | 6 20 21 460.00 | 0.00 |
| Deductions During the year | 0.00 | 0.00 |
| Total ( a ) | **12 67 53 959.00** | **6 47 32 499.00** |
| b **Buildings** | | |
| At Cost as on 01-04-2023 | 18 83 83 337.60 | 17 37 98 671.77 |
| Additions During the year | 38 38 163.99 | 1 45 84 665.83 |
| Deductions During the year | 0.00 | 0.00 |
| | **19 22 21 501.59** | **18 83 83 337.60** |
| Less: Depreciation | 10 52 96 738.23 | 9 58 23 825.23 |
| Total (b) | **8 69 24 763.36** | **9 25 59 512.37** |
| Total I ( a+b ) | **21 36 78 722.36** | **15 72 92 011.37** |
| II **Other Fixed Assets** (Incl.Furniture and Fixtures) | | |
| At Cost as on 01-04-2023 | 35 04 12 486.64 | 32 02 74 972.84 |
| Additions During the year | 2 14 12 747.66 | 3 13 22 707.80 |
| Deductions During the year | 1 30 500.00 | 11 85 194.00 |
| | **37 16 94 734.30** | **35 04 12 486.64** |
| Less: Depreciation | 23 70 97 543.37 | 21 53 18 078.37 |
| Total II | **13 45 97 190.93** | **13 50 94 408.27** |
| III Capital Work in Progress | 0.00 | 0.00 |
| **Total ( I + II + III )** | **34 82 75 913.29** | **29 23 86 419.64** |
| **SCHEDULE 11 - OTHER ASSETS** | | |
| I Inter - Office Adjustments (net) | 0.00 | 0.00 |
| II Interest Accrued | 31 67 81 378.55 | 27 16 17 514.20 |
| III Tax paid in advance/Tax deducted at source | 25 40 08 158.58 | 19 59 61 250.36 |
| IV Stationery and Stamps | 26 42 884.00 | 23 26 002.00 |
| V Non-banking assets acquired in Satisfaction of Claims | 83 66 750.00 | 0.00 |
| VI Others | 41 41 55 610.90 | 71 23 68 404.67 |
| **TOTAL ( I+II+III+IV+V+VI)** | **99 59 54 782.03** | **118 22 73 171.23** |
| **SCHEDULE 12 - CONTINGENT LIABILITIES** | | |
| I Guarantees given on behalf of Constituents | 1 08 26 841.00 | 1 57 80 000.00 |
| II Other Items for Which Bank is Contingently Liable (DEAF) | 11 60 52 639.86 | 10 89 71 679.66 |
| **TOTAL ( I+II )** | **12 68 79 480.86** | **12 47 51 679.66** |
| **SCHEDULE 13 - INTEREST EARNED** | | |
| I Interest / Discount On Advances / Bills | 328 89 27 606.52 | 291 17 58 418.44 |
| II Income On Investments | 87 96 05 373.83 | 90 03 89 767.77 |
| Less: Amortization of Premium on HTM Category Investments | - 15 57 703.00 | - 15 23 788.00 |
| III Interest on balances with RBI and Other Inter-bank funds | 23 79 65 374.40 | 13 87 65 473.00 |
| IV Others | 92 27 290.00 | 35 40 109.00 |
| **TOTAL : ( I+II+III+IV)** | **441 41 67 941.75** | **395 29 29 980.21** |
| **SCHEDULE 14 - OTHER INCOME** | | |
| I Commission, Exchange and Brokerage | 1 88 47 988.23 | 1 93 86 324.08 |
| II Profit on Sale of Investments | 0.00 | 22 100.00 |
| Less: Loss on Sale of Investments | - 39 24 671.00 | 0.00 |
| III Profit on Revaluation of Investments | 0.00 | 0.00 |
| Less: Loss on Revaluation of Investments | 0.00 | 0.00 |
| IV Profit on Sale of assets | 26 477.00 | 12 580.00 |
| Less: Loss on Sale of assets | 0.00 | - 1 80 072.01 |
| V Miscellaneous Income | 11 44 97 498.65 | 9 85 67 041.82 |
| **TOTAL : ( I+II+III+IV+V)** | **12 94 47 292.88** | **11 78 07 973.89** |
| **SCHEDULE 15 - INTEREST EXPENDED** | | |
| I Interest on Deposits | 264 72 85 864.78 | 238 44 46 856.25 |
| II Interest on RBI/Inter-bank borrowings | 24 275.89 | 8 355.00 |
| **GRAND TOTAL : ( I + II)** | **264 73 10 140.67** | **238 44 55 211.25** |
| **SCHEDULE 16- OPERATING EXPENSES** | | |
| I Payments and Benefits to Employees | 28 71 38 107.70 | 26 79 08 362.99 |
| II Rents , Taxes & Lighting | 5 17 65 805.46 | 4 04 46 417.08 |
| III Printing and Stationary | 1 83 20 193.14 | 1 52 89 677.19 |
| IV Advertisement and Publicity | 38 14 427.64 | 31 84 973.44 |
| V Depreciation | 3 13 39 121.00 | 3 23 41 573.00 |
| VI Directors Allowances | 41 32 106.00 | 37 55 179.00 |
| VII Auditors' Fees And Taxes related Expenses | 28 72 970.00 | 27 46 939.15 |
| VIII Law Charges | 45 20 429.61 | 40 25 290.00 |
| IX Postage & Telephone | 16 04 984.52 | 12 24 816.00 |
| X Repairs and Maintenance | 1 29 95 401.34 | 93 84 310.85 |
| XI Insurance | 8 10 41 561.69 | 8 13 79 069.50 |
| XII All Other Expenditure | 15 67 14 107.62 | 13 31 36 454.06 |
| **GRAND TOTAL : ( I to XII )** | **65 62 59 215.72** | **59 48 23 062.26** |
| **SCHEDULE 17 - PROVISIONS & CONTINGENCIES** | | |
| Provision for Income Tax | 25 04 33 715.20 | 17 70 84 210.00 |
| Provision for Standard Assets | 75 00 000.00 | 75 00 000.00 |
| Provision for Loans (NPA) | 0.00 | 7 00 00 000.00 |
| Overdue Interest Reserve | 55 343.00 | 0.00 |
| Provision for Gratuity | 1 96 22 759.00 | 3 15 66 443.00 |
| Provision for Bonus/Ex-gratia to Staff | 4 08 95 053.00 | 2 91 74 869.00 |
| Provision for Technology Upgradation | 50 00 000.00 | 50 00 000.00 |
| Fund for Implementation of IT/ Cyber Security Project | 2 25 00 000.00 | 2 25 00 000.00 |
| Povision for leave encashment | 1 61 24 020.00 | 1 72 79 878.00 |
| Total | **36 21 30 890.20** | **36 01 05 400.00** |

### 3. INVESTMENTS - a) Composition of Investment Portfolio

(Amount in Rs. Crore)

| PARTICULARS | Held to Maturity 31-3-2024 | Held to Maturity 31-3-2023 | Available for Sale 31-3-2024 | Available for Sale 31-3-2023 | Held for Trading 31-3-2024 | Held for Trading 31-3-2023 | Total Investments 31-3-2024 | Total Investments 31-3-2023 | Less: Prov. for non-performing Investments 31-3-2024 | Less: Prov. for non-performing Investments 31-3-2023 | Less: Prov. for depreciation and NPI 31-3-2024 | Less: Prov. for depreciation and NPI 31-3-2023 | Net 31-3-2024 | Net 31-3-2023 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Investments in India | | | | | | | | | | | | | | |
| Government Securities | 932.96 | 858.09 | 264.79 | 352.55 | 0.00 | 0.00 | 1197.75 | 1210.64 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 1197.75 | 1210.64 |
| Other Approved Securities | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| Shares | 0 | 0 | 0.88 | 2.51 | 0 | 0 | 0.88 | 2.51 | 0.51 | 0.51 | 0 | 0 | 0.37 | 2.00 |
| Debentures and Bonds | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| Subsidiaries and/or joint ventures | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| Others | 363.15 | 213.86 | 0 | 0 | 0 | 0 | 363.15 | 213.86 | 9.91 | 9.91 | 0 | 0 | 353.24 | 203.95 |
| Total investments in India | 1296.11 | 1071.95 | 265.67 | 355.06 | 0 | 0 | 1561.78 | 1427.01 | 10.42 | 10.42 | 0 | 0 | 1551.36 | 1416.59 |
| Investments outside India | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| Total Investments outside India | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| **Total Investments** | **1296.11** | **1071.95** | **265.67** | **355.06** | **0** | **0** | **1561.78** | **1427.01** | **10.42** | **10.42** | **0** | **0** | **1551.36** | **1416.59** |

### SCHEDULE 19 NOTES TO ACCOUNTS

బ్యాంక్ సభ్యులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, సహకార రంగంలో సరికొత్త ఒరవడి సృష్టిస్తోన్న వీసీబీ సహకారవేత్తలను ఆలోచింపజేస్తోంది. గత 40 ఏళ్లగా సభ్యులకు క్రమం తప్పకుండా డివిడెండు చెల్లిస్తోంది. బ్రాంచి స్థాయిలో ఏటా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడంతోపాటు సభ్యులకు సమగ్ర సమాచారంతో కూడిన నివేదికలు అందజేస్తోంది. దేశంలో ఏ సహకార బ్యాంకులో లేని విధంగా బ్రాంచ్ స్థాయిలో సంప్రదింపుల కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని 46 సహకార బ్యాంకుల్లో ఎక్కడా లేని విధంగా ఏటా వచ్చే మిగులు అందరికీ సమానంగా దక్కాలన్న ఆలోచనతో ఒక్కో సభ్యునికి షేర్ క్యాపిటల్ మొత్తం రూ.2 లక్షల వరకు మాత్రమే సీలింగ్ పెట్టిన తీరు ఆదర్శనీయం. ఆస్తి తనఖాపై రుణం తీసుకున్న వ్యక్తి సక్రమంగా వాయిదాలను తిరిగి చెల్లిస్తే తాను కట్టిన వడ్డీ మొత్తంలో నాలుగు శాతం తిరిగి సభ్యునికి ప్రోత్సాహకంగా అందిస్తోంది విశాఖ బ్యాంకు. దేశంలోనే ఏ సహకార సంస్థగానీ, బ్యాంకులుగానీ ఈ విధమైన ప్రోత్సాహకం అందిస్తున్నది మరొకటి లేదు. దేశంలో మరేఇతర సహకార బ్యాంక్ అమలు చేయని రీతిలో విద్యార్థులకు నగదు బహుమతులను కూడా అందిస్తోంది.

**సహకార ఉద్యమానికి ఊపిరి**

సహకార వ్యవస్థ బలోపేతం కోసం వీసీబీ పాలకవర్గం తీసుకుంటున్న సమష్టి, దూరదృష్టి నిర్ణయాలు సహకార స్ఫూర్తికి నిదర్శనం. సహకార వ్యవస్థలో వస్తున్న మార్పులు ఆర్‌బీఐ ఆదేశాలు, దేశంలో ఆర్థిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ మానం ఆంజనేయులు, చలసాని రాఘవేంద్రరావు నేతృత్వంలో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకును ముందుకు నడపడంతోపాటు తెలుగు రాష్ట్రాలోని సహకార అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలకు ఇస్తున్న తోడ్పాటు సహకార విలువలకు అద్దం పడుతున్నాయి. ఇటీవల జరిగిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ అండ్ క్రెడిట్ సొసైటీస్(నాఫ్‌కాబ్) ఎన్నికల్లో దేశంలోని అర్బన్ బ్యాంకులు, సొసైటీల ప్రతినిధులు రాఘవేంద్రరావును డైరెక్టర్‌గా ఎన్నుకోవడం సహకార వ్యవస్థ బలోపేతానికి బాటలు వేయడంలో వీసీబీ పాత్ర మరింత పెరిగింది.

ఐక్యరాజ్య సమితి 2025 సంవత్సరాన్ని ‘రెండవ అంతర్జాతీయ సహకార సంవత్సరం'గా నిర్వహించాలని సభ్యదేశాలకు పిలుపునిచ్చింది. 2012లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం సాధించిన విజయాల స్ఫూర్తితో, యూఎన్‌ఓ రెండోసారి అంతర్జాతీయ సంవత్సరం నిర్వహించాలని పిలుపునివ్వడం సహకార సంస్థల ప్రాధాన్యతను చాటిచెబుతోంది. సహకార వ్యవస్థల ద్వారా ఐక్యరాజ్య సమితి ఆశిస్తున్న గౌరవప్రదమైన ఉపాధి, ఉద్యోగ కల్పన, పేదరికం, ఆకలి నిర్మూలన, విద్య, అన్ని రకాల ఆరోగ్య సంరక్షణలతో కూడిన సామాజిక భద్రత, ఆర్థిక భాగస్వామ్యం, అన్ని వర్గాల వారికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందుబాటులో గృహ సదుపాయం వంటి లక్ష్యాల సాధనకు విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ప్రత్యేక చర్యలు చేపట్టనుందని బ్యాంకు చైర్మన్ రాఘవేంద్రరావు తెలిపారు. బ్యాంక్ పురోభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయాలనే సదుద్దేశంతో రుణగ్రహీతలే కాకుండా, డిపాజిట్‌దారులకు కూడా సభ్యత్వం కల్పించిన ఏకైక సహకార బ్యాంక్ ది విశాఖపట్నం బ్యాంక్.

– డైరెక్టర్, విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు

# ఈ పదాల వాడకం ఏమిటో... !?

తెలుగులోనే ఇలా జరుగుతుందేమో. తెలుగులోనే పదాలకు అర్థాలు మార్చేసి ఇష్టానుసారం వాడేస్తేరేమో... ఇతర భాషల గురించి నాకు తెలియదు కాని తెలుగులో మాత్రం పదే పదే వాడుతున్న పదాలు, కొన్ని చర్యలు నా మటుకు నాకు ఎప్పుడూ ఆశ్చర్యం కలిగిస్తాయి. తెలుగు పత్రికల్లో ఎక్కువగా కనిపించే పదం బ్రహ్మరథం. ఎవరైనా ఏ రంగంలోనైనా గొప్పవారిగా ప్రపంచం గుర్తిస్తేనూ, ఎవరైనా ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత జరిపే ఉత్సవాలు, ఊరేగింపుల్లోనూ ఈ బ్రహ్మరథం అనే పదాన్ని విరివిగా వాడతారు. నిజానికి ఈ పదానికి అనేకానేక అర్థాలున్నాయి. వాటిని పట్టించుకోకుండానే ఈ బ్రహ్మరథం అనే మాటని వాడేస్తారు. పత్రికల్లోనే కాదు వాడుకలో కూడా ఈ బ్రహ్మరథం పదం వాడడం పరిపాటిగా మారింది. బ్రహ్మరథం అనే మాటకి ఉన్న అనేకానేక అర్థాల్లో ఒకటి అనాథ శవ సంస్కారం. ఆ అనాథ శవ అంతిమ ఘడియలను నలుగురూ కలిసి ఓ బాధ్యతగా నిర్వర్తిస్తారు. దీన్నే బ్రహ్మరథం అంటారు. ఏ ఆలయంలోనైనా జరిగే బ్రహ్మోత్సవాల్లో దేవుని ఊరేగింపులో ఆ రథాన్ని సాక్షాత్తూ ఆ బ్రహ్మే లాగుతారని, అందుకే అది బ్రహ్మరథం అయ్యిందనే మాట కూడా ఉంది. మహాకాళి సుబ్బరాయుడు అనే మహానుభావుడు రూపొందించిన శబ్దార్థ చంద్రిక నిఘంటువులో బ్రహ్మరథం అనే పదానికి అర్థం అనాథ శవ సంస్కారమనే ఉంది. పురాణాల్లో ఈ పదం పుట్టుకకు ఓ కథే ఉంది. అయితే, వాటిని పట్టించుకునే వారు లేని లోకం కాబట్టి ఇష్టానుసారంగా ఈ మాటని వాడేస్తున్నారు చాలా మంది.

ఇలాంటిదే మరో పదం నివాళి. ఎవరైనా మరణించారని తెలియగానే ఫేస్‌బుక్‌ల్లోనూ, వాట్సాప్‌ల్లోనూ ఓ దండం పెట్టేసి నివాళి అని పెట్టేస్తారు. ఈ నివాళి అనే పదం పాజిటివ్ పదమే అని చాలా మందికి తెలియకపోవడం వల్లే ఈ అనర్థం. నివాళి అంటే నీరాజనం,

చక్రవాకం

– ముక్కాముల చక్రధర్

హారతి అని సూర్యరాయాంధ్ర నిఘంటువులో ఉంది. ఈ పదానికి అనేక అర్థాలు, ఈ నివాళితో ఉన్న పద్యపాదాలను కూడా ఈ సూర్యరాయాంధ్ర నిఘంటువులో పొందుపరిచారు. అంతెందుకు మహాకవి శ్రీశ్రీ ఇద్దరు మిత్రులు సినిమా కోసం రాసిన “ఓహో... ఓహో.. నిన్నే కోరెగా...” అనే పాటలో హీరో “నివాళి అందుకో... ఈ వేళ పండుగా” అంటారు. అంటే ఈ నివాళి అనే పదం బాధకు పర్యాయపదం కాదనేగా. ఇప్పుడంటే విమర్శకులు లేరు కాని ఆ పాట రాసిన సమయానికి తెలుగులో రా.రాగా పిలుచుకునే రాచమల్లు రామచంద్రారెడ్డి, వేల్చేరు నారాయణ రావు వంటి దిగ్గజ విమర్శకులు శ్రీశ్రీ వాడిన ఈ నివాళి అందుకో అనే పదాన్ని చీల్చి చెండాడే వారే కదా. అలాగని మహాకవి శ్రీశ్రీ చెప్పారనే కాదు... అనేక నిఘంటువుల్లో కూడా నివాళి అనే పదానికి చింతించడం అనే అర్థం లేదు.

నాకు ఆశ్చర్యంతో పాటు నవ్వు తెప్పించే మరో మాట “లోటు”. ఎనిమిది పదుల వయసు దాటిన వారు కాలం చేస్తే ఇక వెనుక, ముందు చూడకుండా “ఆయన లేదా ఆమె లేని లోటు” అంటూ రాజకీయులతో పాటు సామాన్యులు కూడా ఓ మాట అనేస్తారు. ఎనిమిది పదుల వయసులో కుటుంబానికి కాని, తన చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో ఉపకరించిన ఆ శరీరం ఇక అలసి శాశ్వత నిద్రలోకి జారుకుంటే ఆయన లేని లోటు తీర్చలేనిది అంటారేమిటో నాకు అర్థం కాదు. ఎనిమిది పదుల వయసు దాటిన తర్వాత వారి నుంచి కుటుంబం కాని, సమాజం కాని ఆశించేది ఏముంటుంది. పోనీ అని ఎవరైనా ఆశించినా ఆ వ్యక్తి ఆ ఆశల్ని నెరవేర్చగలరా అనే ఆలోచన కూడా లేకుండా వాడే పదమే “వారు లేని లోటు తీర్చలేనిది”. ఇలాంటిదే మరో పదం. వారి “అకాల మరణానికి చింతిస్తున్నాం”. ఎనిమిది పదుల వయసు దాటిన తర్వాత అకాలమేమిటి. అదే సకాలం. అలసిన కన్నులు, శరీరం శాశ్వత నిద్రను కోరుకుంటాయి కదా. పత్రికల్లోనూ, జనసామాన్యంలోనూ కూడా ఎక్కువగా వినిపించే మరో పదం మానవ మృగాలు. ఎక్కడో, ఎవడో దుర్మార్గుడు ఓ దారుణం చేస్తే దాన్ని పురుష సమాజం మొత్తానికి అంటగట్టి వాళ్లందరిని మానవ మృగాలు అనేస్తారు. ఇదెక్కడి న్యాయం అనే నా ప్రశ్న.

భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో ప్రతి ఒక్కరి జీవితానికి అన్వయించుకోవాల్సిన భగవద్గీతను శవ యాత్రలకు పరిమితం చేసిన తెలుగు సమాజం మనది. ఇది ఎంత వరకూ వెళ్లిందంటే మానసిక ప్రశాంతత కోసం ఏ ఇంట్లోనైనా భగవద్గీత వింటూంటే ఆ ఇంటి వైపు అనుమానంగా చూసే కాలంలోకి వచ్చేసింది తెలుగు సమాజం. నా మటుకు నేను ఉదయాన్నే వాకింగ్‌లో భగవద్గీత వింటే ఆ రోజంతా నాలో తెలియని ఉత్సాహం, జీవితంపై ఓ నమ్మకం వస్తాయి. వాకింగ్‌లో నేను పొరపాటున నా ఈయర్ ఫోన్స్ తీసుకువెళ్లడం మరచిపోయి భగవద్గీతను ఫోన్‌లో పైకి వింటూంటే నా సహచర వాకర్స్ నా వైపు అనుమానపు చూపులు చూస్తారు. అక్షరాలు, మాటలు చాలా ఒద్దికగా, గౌరవంగా, అణకువగా వాడాలి. లేకపోతే అక్షరం శపిస్తుంది. ఆ శాప ప్రభావంతో నిరక్షరాస్యుడిగా మిగిలిపోతామేమో... తస్మాత్ జాగ్రత్త.

సీనియర్ జర్నలిస్టు, 99120 19929

# జ్ఞానం ముసుగులో అజ్ఞానుల ప్రవచనాలు

డాక్టర్ దేవరాజు మహారాజు

“మానవులంతా ఒకే జాతి వారని చెప్పేందుకు ప్రత్యేక సాక్ష్యాధారాలేం అవసరం లేదు. ఒక కుక్క మరో కుక్కని చూసినపుడు అది తన జాతికి చెందిన జంతువే అని గ్రహించగలుగుతుంది. మనిషికి మాత్రమే తోటి మనిషిని చూసినపుడు అనేక సందేహాలు కలుగుతుంటాయి. అంటే జంతువు కంటే మనిషే నికృష్టంగా ప్రవర్తిస్తున్నాడన్నమాట?”- అని అన్నారు సామాజిక ఉద్యమకారుడు, తత్త్వవేత్త: నారాయణగురు.

ఈ మతం, ఆ మతం అని కాదు- దాదాపుగా అన్నీ ఒకటే! బయటికి అన్నీ వేరు వేరుగా కనిపిస్తాయి. కాని, మూర్ఖత్వాన్ని ప్రచారం చేయడంలో ఒకే రకంగా ప్రవర్తిస్తాయి. వేర్వేరు భాషల్లో ప్రవచనాలు, బోధలు, సూక్తులు, దైవ వాక్కుల పేరుతో వేరువేరు ప్రాంతాల్లోనిజానికి అసత్యాలు బోధిస్తుంటాయి. మూఢ విశ్వాసాలు ప్రచారం చేయడంలో అన్నీ సమైక్యంగా కృషి చేస్తాయి. అసలు విషయం గ్రహించలేక, జనం- ‘మా మతమే గొప్పది. ఇతరులది కాదు’- అని పోట్లాడుకుంటూ ఉంటారు. వారిలో వారు ద్వేష భావంతో రగిలిపోతుంటారు. మతం గుప్పిట్లోంచి బయటపడిన వారికే నిజాలు బోధపడతాయి. జీవిత సత్యాలు అర్థమవుతాయి. జైశ్రీరామ్- అంటూ మనో భావాలు దెబ్బతిన్నాయనే వారు కొందరుంటారు. ‘మీకు హిందూ మతమే దొరికిందా? ఇతర మతాల్ని విమర్శించే గుండె ధైర్యం మీకు ఉందా?- అని సవాలు విసురుతుంటారు. అలాంటి వారు ఒక విషయం ఆలోచించాలి. ముందు ఎవడి ఇల్లు వాడు శుభ్రం చేసుకుని కదా వీధిలోకి చూడాలి? ఆ తర్వాత ఎదురిల్లూ ఈపక్క ఆ పక్క ఇళ్లనూ- మీ ఇంట్లో మురికి అలాగే పెట్టుకుని, ఇతరుల ఇళ్లు శుభ్రం చేయడానికి బయలుదేరుతారా? బయలుదేరరు కదా? ఇదీ అలాంటిదే. మత మౌఢ్యాన్ని నిరసించేవారు అన్ని మతాల్లోని మౌఢ్యాన్ని నిరసిస్తారు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. ముందు కాస్త అవగాహన పెంచుకోవాలి. ఆ తరువాతే నోరు విప్పాలి. ఇక్కడ కొన్ని ఉదాహరణలు ఇస్తున్నాను. ఎవరికి వారు విశ్లేషించుకుని, ఆలోచించుకోండి!

1. ఎవడైనా శివనింద చేస్తే, వాడి నాలుక ఎడం చేత్తో పట్టుకుని, పైకి లాగి- కత్తితో మొదటికి పరపరా కోసెయ్యాలి. 2. శివనింద తట్టుకోలేకపోతే ప్రాణం వదిలిపెట్టెయ్యాలి. 3. ఆ రెండింటికీ నువ్వు చాలకపోతే, చెవులు మూసుకుని, వెళ్లిపోవాలి. 4. శివనింద వినరాదు- అనరాదు- చేయరాదు. ఇలాంటి మూర్ఖపు బోధనలు చేసేవారు మన మధ్యనే ఉన్నారు. వివేకం అడుగంటిన వారు- గడ్డిపోచ ‘పాటి’ వారు మన మధ్యనే ఉన్నారు. జాగ్రత్త! వారిని దరికి రానీయకండి. మీ వివేకాన్ని కప్పేసుకోకండి.

మతాలు సాగించే పేచీలు ఎలా ఉంటాయో మహాకవి గుర్రం జాషువా వర్ణించిన తీరు చూడండి! “ఒకడు రుద్రాక్ష మాలికలు నెత్తికి చుట్టి/ శివమూర్తియై భూమి కవతరించు/ ఒకడూర్ధ్వ పుండ్రంబు లురువుగా తగిలించి/ శివలింగమును జూచి చీదరించు/ ఒకడు రెండును గాని వికట వేషము దాల్చి/ పై వారి మీద సవాలు చేయు/ ఒకడు గంజాయి దమ్ముకు దాసుడైపోయి/ బూడిద గురవడై పుట్టి వచ్చు/ మనుజులార మాది ఘనమైన మతమని/ ఒకడు తరిమి తరిమి ఉగ్గడించు/ పెక్కు మతము లిట్లు పేచీలు సాగింప/ మార్గమేది ఐకమత్యమునకు/ చిలిపి రాళ్లకు నగిషీలు చెక్కి చెక్కి/ కాలమెంత యుగాంతాన గలిపిరొక్కొ/ చదువ నేర్చిన వెర్రిని చంపగలరె?...”

ప్రతి శివరాత్రికి ఈశా ఫౌండేషన్ నిర్వాహకుడు జగ్గీ వాసుదేవ్ ఐదులక్షల యాభైవేల, ఐదువందల టికెట్లు అమ్ముకుంటూ ఉంటాడు. “దేవుడు, ఆధ్యాత్మికత పేరుతో వ్యాపారం చేస్తున్నాడని” స్వయంగా తమిళనాడు ఆర్థిక మంత్రి పిటిఆర్. పళనివేల్ త్యాగరాజన్ ప్రకటించాడు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలను తమ గుప్పిట్లోంచి వదిలేయాలని, వాటిని భక్తులకు అప్పగించాలనీ జగ్గీ వాసుదేవ్ చేసిన ప్రకటనకు ప్రతిస్పందనగా ఆర్థికమంత్రి, జగ్గీ బండారం బయట పెట్టాడు. ఆధ్యాత్మికత పేరుతో ధనిక వర్గాన్ని మోసం చేస్తూ, వ్యాపారాలు చేస్తున్న బాబాల- స్వాముల బండారం బయటపెట్టాల్సిందే! ఆదివాసుల భూములు అక్రమంగా ఆక్రమించుకుని ‘ఈషా ఫౌండేషన్ స్థాపించుకున్న మోసగాడు జగ్గీ వాసుదేవ్. తన భార్యను హత్య చేశాడన్న ఆరోపణ లున్నాయి. అలాంటి వాడి మీద ప్రభుత్వం ఎందుకు ఉదాసీన వైఖరితో ఉందీ? ఇంతవరకు కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదూ?

ఇటీవల స్వామి ఆనంద్ స్వరూప్ వ్యభిచారం బయటపడింది. ముస్లింలు, క్రైస్తవులు భారతదేశం నుండి వెళ్లిపోవాలని ప్రభోదించిన శంకరాచార్య పరిషత్ అధ్యక్షుడు స్వామి ఆనంద స్వరూప్ శ్రీలంకలో వేశ్యలతో పట్టుబడ్డాడు. ఒక గదిలో ఒకేసారి ఇద్దరు మహిళలతో దొరికిపోయాడు. వీడియో జర్నలిస్ట్‌లు కెమెరాలతో ఆ గదిలోకి ప్రవేశించే సరికి బట్టలు కప్పుకుంటూ ఆ ముగ్గురూ నానా తంటాలు పడ్డారు. స్వామి ఆనంద స్వరూప్ అనే వాడికి దేహశుద్ధి జరిగింది. ఈ మొత్తం చిత్రించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొట్టింది. బుద్ధి, జ్ఞానం లేని వాళ్లు ఈ దేశంలో స్వామీజీలు అయిపోతున్నారు. లేదా బూర్జువా రాజకీయపార్టీలలో నాయకులై అధికారం చేజిక్కించుకుంటున్నారు. ఈ పరిస్థితి మారాలి! మతాలకు రాజకీయాలకు ఉన్న లింకు తెగితేనే అది సాధ్యం!

కేవలం పదిహేను వందల ఏళ్ల క్రితం మదీనాలో అంటే దేవదూత అనే ప్రాఫెట్ మహ్మద్ జన్మస్థానంలో ఖురాన్ అంటే ఏమిటో ఎవరికీ తెలియదు. సాధారణ శకం 570- 632 సీఈ మధ్య కాలంలో జీవించిన ప్రాఫెట్ మహ్మద్ జ్వరంతో చనిపోయాడని చరిత్రలో నమోదై ఉంది. మరి ఆ దేవదూతను ఏ దేవుడూ బతికించలేదు. ఖురాన్ సృష్టి ప్రారంభం నుండే ఉంది- అని ముస్లిం మత పెద్దలు ప్రచారం చేసుకుంటారు. అన్ని మతాల మత పెద్దలదీ ఇదే వరస! అబద్ధాలనే ప్రచారం చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. “మా మతంలో చంద్రుడికి చాలా ప్రాముఖ్యం ఉంది. ఎందుకంటే చంద్రుడు రాత్రివేళల్లో మాకు అవసరమున్నప్పుడు వెలుగునిస్తాడు. సూర్యుడిలాగా పగటిపూట వెలగడు. పగటిపూట వెలుతురు ఎవడికి కావాలీ?- దీనివల్ల ఏం తెలుస్తుందంటే మతాలన్నింటిలోకి మా ముస్లిం మతమే తెలివైనదని!” అని అన్నాడు ఒక ముస్లిం మత పెద్ద మౌలాన హుజూర్ ముఖ్ ముద్దీన్ ఖాన్- వారి తెలివిగల మతం గురించి ఈ తెలివి గల మతపెద్ద ఎంత తెలివిగా మాట్లాడారో కదా? పగటి వెలుగులన్నీ సూర్యుడిస్తున్నవేనన్న ప్రాథమిక అవగాహన లేని ఈ మౌలాన, మూర్ఖత్వాన్ని ఎవడు ఛేదించాలీ? సూర్యుడి వెలుగులు లేకపోతే చెట్లు, జంతువులు, మనుషులు- ఏవీ బతకలేవని ఈయనకు ఎవరు చెప్పాలి? ఇక, విటమిన్-డి పరిజ్ఞానం కలగాలంటే ఇంకా ఎన్ని శతాబ్దాలు గడవాలీ?

ముస్లిం మహిళలు వేసుకునే బురఖా సంప్రదాయం ఐదువేల ఏళ్ల క్రితం వ్యభిచారులది. తాము వ్యభిచారులమని గుర్తించడానికే అలా వేసుకునే వారు. పైగా, తమని వ్యక్తిగతంగా గుర్తుపట్టకుండా ఉండడానికి కూడా అది ఉపయోగపడేది. ఒక టర్కిష్ మహిళా పరిశోధకురాలు శిలా శాసనాలు అధ్యయనం చేసి, ఈ విషయం వెల్లడించారు. అయితే టర్కిష్ ప్రభుత్వం ఆ దేశపు చట్టం ప్రకారం ఆమె మీద 301 పీనల్ కోడ్ మత విశ్వాస దూషణ కింద కేసు పెట్టింది. అయితే, ఆ దేశపు సుప్రీంకోర్టు ఆ కేసు చెల్లదని ఆమె పరిశోధనకు గుర్తింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ విషయం మన కేంద్ర ప్రభుత్వం వారికీ, గతంలో కర్నాటకలో ప్రభుత్వం వెలగబెట్టిన రాష్ట్ర బిజేపీ వారికీ తెలిసిందో లేదో. తెలియకపోతే, తెలియజేయాలి. ముస్లింల వస్త్రధారణ మీదే కదా- వారు గోలగోల చేస్తారూ?

గొప్పగా చెప్పుకునే ఖురాన్‌లోని కొన్ని అంశాలు చూద్దాం. మానవీయ విలువల్ని అది ఎంతగా నిలపగలుగుతుందో ఆలోచిద్దాం!

అల్లాను నమ్మని వారిని కనిపించిన చోటనే నరికి చంపండి. (2:191) ముస్లింలు, ముస్లింలు కాని వారితో స్నేహం చేయరాదు (3:28) ఇస్లాం తప్ప ఒంకే మతమూ ఒప్పుకోదు (3:85) ఇస్లాంను విమర్శించే వారిని వికలాంగులను చేసి వేలాడదీయండి (5:33) ఖురాన్ కాక, ఇతర గ్రంథాలను నమ్మేవారిని భయభ్రాంతులను చేసి వారి తలలు తీయండి (8:12) అల్లాను నమ్మని వారిని భయభ్రాంతులను చేయుటకు ముస్లింలు తమ వద్ద ఉన్న అన్ని ఆయుధాలను వాడాలి(8:60) అల్లాను నమ్మనివారు మూర్ఖులు . ముస్లింలు వారితో పోరాడాలి (8:65) అవకాశం దొరకగానే అల్లాను నమ్మని వారిని ఎక్కడ దొరికితే అక్కడ చంపేయండి (9:5) యూదులు, క్రిస్టియన్లు భ్రష్టులు. వారితో పోరాడండి (9:30) మీ ఇంటి చుట్టుపక్కల ఉండే అవిశ్వాసులతో యుద్ధం చేయండి (9:124) అల్లాను నమ్మని వారిని కాలుతున్న బట్టలతో, ఇనుప చువ్వలతో, మసిలే నీళ్లతో శిక్షించండి. వారి చర్మం, శరీరం కరిగిపోవాలి (22:19) అల్లాను నమ్మనివారితో శాంతి కోసం, సంధి కోసం, ప్రయత్నించకండి. వారు దొరికినంతనే నరికేయండి (47:4).

శివనింద చేసిన వాణ్ణి ఏం చేయాలో ఓ హిందూ గురువు చెప్పాడు కదా? అల్లాను నమ్మని వాణ్ణి ఏం చేయాలో ఈ ముస్లిం గ్రంథం కూడా చెపుతోంది. ఇలాంటి మతాలు, మత గ్రంథాలు, మత గురువులూ మనకు అవసరమా? ఇది మానవ సంక్షేమం కోసం, ప్రపంచ శాంతి కోసం దోహదం చేసేవేనా? ఉగ్రవాదం బలపడడానికి ఇవి కారణం కాదా? నోబెల్ పురస్కార గ్రహీత మలాలా యూసఫ్ జాయ్ ఏమన్నారో గుర్తు చేసుకోండి. “ముందు తరాలకు విద్యను అందించాలి. లేకపోతే వారికి ఉగ్రవాదులు తుపాకులు అందిస్తారు”- అని ఆమె చెప్పిన మాట నిత్య జీవితంలో మనకు కనబడుతూ ఉంది!

“మన కళ్ల ముందు ఉన్నా మనం చూడని, చూడలేని విషయాలు అనేకం ఉంటాయి. కొన్ని భయం వల్ల చూడం. కొన్ని బలమైన భావజాల ప్రభావం వల్ల మనకు కనిపించవు. ఒక్కోసారి మనకు అలవడిన దృక్కోణం వల్లగానీ, మనం ఎంచుకున్న దృక్కోణం వల్లగానీ, కొన్ని విషయాలు కళ్లముందు ఉండి కూడా కనిపించవు. వీటిలో విడివిడి విషయాలే లేవు. సామాజిక క్రమాలు కూడా ఉంటాయి. వీటిని మనకు చూపించడం సాహిత్యం చేసే పనులలో ఒకటి”- అన్నారు మానవ హక్కుల ఉద్యమనేత- బాలగోపాల్. నిజమే! అలాంటి సాహిత్యాన్ని సృష్టించుకుంటూ, దాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ఇప్పుడు మన అందరి తక్షణ కర్తవ్యం.

సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత ప్రొఫెసర్, మెల్బోర్న్ నుంచి

## తహసీల్దార్లను పాత జిల్లాలకు పంపండి

### మంత్రికి ఏపీ రెవెన్యూ అసోసియేషన్ వినతి

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** ఎన్నికల కోడ్ ముగిసినందున ఇతర జిల్లాలకు వెళ్లిన తహసీల్దార్లను తిరిగి వారి పాత జిల్లాలకు కేటాయించాలని ఏపీ రెవెన్యూ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను రాష్ట్ర సచివాలయంలో అసోసియేషన్ నేతలు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దాదాపు 800 మంది తహసీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీపై పంపారని, ఎన్నికల కోడ్ ముగిసేవరకు అందరూ వారికి కేటాయించిన జిల్లాలలో పనిచేయాలని ఆదేశించారని గుర్తుచేశారు. తహసీల్దార్లు, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా దాదాపు ఐదు నెలలపాటు విధుల్లో ఉండి, రాష్ట్రంలో దాదాపు 82 శాతం పోలింగ్ నమోదులో కీలకపాత్ర పోషించారన్నారు. ఒక్క రీపోలింగ్ జరగకుండా ఆయా రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారుల అధ్వర్యంలో విజయవంతంగా ఎన్నికలను నిర్వహించారన్నారు. ఆనవాయితీ ప్రకారం ఎన్నికల నిర్వహణ పూర్తి కాగానే, తహసీల్దార్లను వారి జిల్లాలకు తిరిగి పంపుతారని చెప్పారు. దీనిపై మంత్రి అనగాని స్పందిస్తూ, తాను ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి, ఉత్తర్వులు జారీజేస్తానని హామీ ఇచ్చారు.

## బుల్డోజర్లతో వైసీపీ కార్యాలయ కట్టడాలు ధ్వంసం

**కూల్చివేతపై కోర్టులో తేల్చుకుంటాం: అంబటి**

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చివేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. పార్టీ కార్యాలయాలకు ప్రభుత్వ స్థలాల కేటాయింపు అనేది వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానం కాదని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ స్థలాలను కేటాయించుకున్నారని గుర్తుచేశారు. వైసీపీ కేంద్ర కార్యాలయ నిర్మాణాలను కూల్చివేసిన ప్రాంతాన్ని స్థానిక నేతలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో అంబటి మాట్లాడుతూ, మంగళగిరిలో టీడీపీ కార్యాలయం కూడా ప్రభుత్వ స్థలం కేటాయించి నిర్మించిందేనని స్పష్టంచేశారు. వైసీపీ కార్యాలయం కూల్చివేసిన ఘటనను దేశంలో ప్రజాస్వామ్య వాదులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఖండించాలని కోరారు. అధికారంలో ఉన్నాం కదా అని కూల్చివేతలు చేయడం సరికాదని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని, కొద్ది రోజుల క్రితం వరకు వైసీపీనే అధికారంలో ఉందని గుర్తుచేశారు. నియమ, నిబంధనల ప్రకారం నిర్మాణం చేపట్టిన విషయాన్ని న్యాయస్థానానికి తాము వివరించామన్నారు. శని, ఆదివారాల్లో అప్పీలు చేసుకునే అవకాశం లేదని చూసుకుని పార్టీ కార్యాలయం కూల్చివేత చేపట్టారన్నారు. ప్రభుత్వ స్థలంలోనే టీడీపీ కార్యాలయం నిర్మాణం జరిగిందని, ఇప్పుడు వైసీపీ కార్యాలయం కూడా ప్రభుత్వ స్థలంలోనే నిర్మిస్తున్నారని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు చట్టబద్ధపాలన చేస్తామని, కక్షసాధింపులు ఉండని చెప్పారని, కానీ అధికారం చేపట్టి రోజుల వ్యవధిలోనే విధ్వంసపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలపై న్యాయస్థానంలో పోరాడుతామని, ఇప్పటికే ఈ వ్యవహారం కోర్టులో ఉందని అంబటి వెల్లడించారు. కోర్టులో నిన్న కూల్చమని చెప్పి, ఇవాళ ఉదయాన్నే కూల్చివేసి కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. అంబటితోపాటు ఎమ్మెల్సీలు ఎం.హనుమంతరావు, లేళ్ల అప్పిరెడ్డి, నారాయణమూర్తి ఉన్నారు.

## విశాలాంధ్రకు రూ. 5వేలు విరాళం

**విశాలాంధ్ర-విజయవాడ:** విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం సందర్భంగా విశాలాంధ్ర పూర్వ సంపాదకవర్గ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు అమరజీవి పరకాల పట్టాభి రామారావు కుమార్తె పి. ఉషాదేవి, అల్లుడు సీబీఎస్ పట్టాభి విశాలాంధ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ 5.000 రూపాయలు విరాళంగా అందజేశారు. పరకాల కుటుంబ సభ్యులు ఏటా పరకాల పట్టాభిరామారావు, ఆయన సతీమణి అహల్యాదేవి వర్ధంతి సందర్భంగా విశాలాంధ్రకు చిరుకానుక అందజేస్తుంటారు. ఉషాదేవి, సీబీఎస్ పట్టాభి దంపతులకు విశాలాంధ్ర ఎడిటర్ ఆర్వీ రామారావ్, విజ్ఞాన సమితి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జనరల్ మేనేజర్ పి.హరినాథరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విశాలాంధ్ర వార్షికోత్సవం సందర్భంగా ఉషాదేవి ఎడిటర్ ఆర్వీ రామారావ్, న్యూస్ ఎడిటర్ ఎం.మురళీకృష్ణకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభ కాలం నుంచి విశాలాంధ్ర కార్యాలయం, సిబ్బందితో గల అనుబంధాన్ని ఈ సందర్భంగా నెమరవేసుకున్నారు. సిబ్బంది అందరికి విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్ కల్యాణ్ 'జన దర్బార్'

- ప్రతి శనివారం ప్రత్యేక హెల్ప్ డెస్క్
- జనసేన కార్యాలయం వద్ద వినతుల స్వీకరణ

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్వర్యంలో జనదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక నుంచి ప్రతి శనివారం మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయం వద్ద ఆయన వినతులు స్వీకరిస్తారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. తొలిరోజు శనివారం మధ్యాహ్నం బాధితుల సమస్యలను నేరుగా పవన్ కల్యాణ్ విని...వారి నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి హామీలిచ్చారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఏవిధంగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో, ఇప్పుడు అదే స్ఫూర్తిని పవన్ కల్యాణ్ కొనసాగించారు. తొలిరోజు జనదర్బార్‌లో అనేక సమస్యలు వచ్చాయి. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ, ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేశారని, తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు పవన్‌కు విజ్ఞప్తి చేసింది. మాచర్ల నియోజకవర్గం రెంట చింతల ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు జంపయ్యను ఇంటి కోసం సొంత మనవళ్లే వేధిస్తున్నారని, హింసిస్తున్నారని దంపతులు విన్నవించారు. కర్నూలు జిల్లాకు చెందిన సువర్ణ తన కుమారుడికి బ్రెయిన్ ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అందించే ఏర్పాట్లు చేయాలని, జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న పాటి నాగరాజు అనే అవుట్ సోర్సింగు ఉద్యోగి తనను రాజకీయ పరమైన కారణాలతో కక్షకట్టి ఉద్యోగం నుంచి తొలగించారని, తనను ఆదుకోవాలని పవన్‌కు వివరించారు. మరో 30 మంది దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరితో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పవన్ భరోసా ఇచ్చారు.

## విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- పనిదినాల కుదింపు ఉపసంహరించుకోవాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

**విశాలాంధ్ర-గుంటూరు:** రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు డిమాండ్ చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యుత్ మీటర్ రీడర్స్ సమావేశం గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో శనివారం జరిగింది. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఓబులేసు మాట్లాడుతూ కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు. దీనికోసం కార్మిక, ప్రజా సంఘాల నాయకులతో చర్చించాలని సూచించారు. రాష్ట్రంలో దాదాపు 4 వేల మంది విద్యుత్ మీటర్ రీడర్లు ఉన్నారని, గతంలో వీరు 15 రోజులకు బిల్లింగ్ చేసే వారని, కానీ ప్రస్తుతం ఏడు రోజులకే బిల్లింగ్ పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. 15 రోజులలో పూర్తయ్యే పని ఏడు రోజులలో ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. బిల్లింగ్ పనిదినాలు కుదించడం వలన వచ్చే అరకొర వేతనం తగ్గిపోయి వీరికి కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని అన్నారు. ప్రాధాన్యత కలిగిన అంశాలపై మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్, లోకేశ్‌లు విద్యుత్ మీటర్ రీడర్ల సమస్య కూడా ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించాలని అన్నారు. విద్యుత్ మీటర్ రీడర్లపై పనిభారం తగ్గించాలని, వారికి జీతభత్యాలు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. థర్డ్ పార్టీ వ్యవస్థను సైతం రద్దు చేయాలని కోరారు. ఆయా అంశాల సాధన కోసం నూతన ప్రభుత్వానికి 15 రోజులు గడువు ఇవ్వాలని, అప్పటికీ ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు సమాయత్తం కావాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరిస్తామని, పనిదినాలు కుదింపు, వేతనాల కుదింపు లేకుండా చేస్తామని మినిట్స్ రాసిచ్చారని, ఇంతలోనే ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారిందన్నారు. గత ప్రభుత్వ కోవలోనే నూతన ప్రభుత్వం ప్రయాణించవద్దని సూచించారు. ప్రతిపక్ష నాయకులను గత ప్రభుత్వం వేధింపులు, ఇబ్బందులకు గురిచేసిందని, దానికి తగిన మూల్యం చెల్లించిందని గుర్తుచేశారు. కానీ నేటి ప్రభుత్వం అధికార యంత్రాంగంపై వారి జులుం ప్రదర్శిస్తుందని అన్నారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో అక్రమాలు జరిగాయని, దానికి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోకుండా ఆ కార్యాలయాన్ని బంద్ చేయడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా బిగించిన మీటర్లను నిలుపుదల చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెప్పాలని కోరారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్.వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, నాయకులు కోట మాల్యాద్రి, రావుల అంజిబాబు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి షేక్ హజరత్ వలి, ఆర్.కిరణ్ కుమార్, పి.పవన్, ఆర్.కుమార్ స్వామి, డి.క్రాంతి కుమార్, షేక్ గఫర్ బాషా, ఎం.జయ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకర పద్మశ్రీ, రాకేశ్‌రెడ్డికి కాంగ్రెస్ షోకాజ్ నోటీసులు

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేశ్‌రెడ్డికి కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘం నోటీసులు జారీజేసింది. ఈ మేరకు సంఘం చైర్మన్ లింగంశెట్టి ఈశ్వరరావు శనివారం నోటీసులను పంపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాగూర్ పైన వీరు అనేక ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో షర్మిల టికెట్లు అమ్ముకుందని, కాంగ్రెస్ ఆధిష్ఠానం పంపిన నిధులను అభ్యర్థులకు పంపిణీ చేయలేదని విమర్శించారు. పార్టీ విధి విధానాలకు విరుద్ధంగా షర్మిల పనిచేశారన్న విమర్శల దాడికి దిగారు. అభ్యర్థులకు పార్టీ మెటీరియల్‌ను సకాలంలో ఇవ్వలేదని అన్నారు. పార్టీని షర్మిల సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా షర్మిలపై కాంగ్రెస్ అధిష్ఠానానికి సుంకర పద్మశ్రీ, రాకేశ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల అనంతరం షర్మిల, మాణిక్యం ఠాకూర్‌పైన చేసిన వ్యాఖ్యలకు వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని కోరారు. దీంతో వారి వివరణ ఆధారంగా వారిపై పార్టీ నిర్ణయం తీసుకో నుంది. ఇటీవల ఢిల్లీకి షర్మిల వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్‌ను కలిశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి వారు తగిన సూచనలు చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే పార్టీ సంస్థాగత పదవులను రద్దు చేస్తున్నట్లు షర్మిల ప్రకటించారు. త్వరలో నూతన కమిటీలను వెల్లడించనున్నారు.

## హమాలీలకు పని భద్రత కల్పించండి

### రేషన్ షాపుల కుదింపు మానుకోవాలి: వెంకటసుబ్బయ్య

**విశాలాంధ్ర-గుంటూరు:** ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న హమాలీ(ముఠా కార్మికులు)లకు పనిభద్రత లేకుండా పోయిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక రేగుల రాఘవయ్య భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ షాపుల కుదింపుతో ముఠా కార్మికులు పని కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాన్ని మానుకోవాలని సూచించారు. గతంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం చేసిన ఏపీలో ఆ విధానాలను వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తూ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభించిందని విమర్శించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చిన ఆంజనేయులు మాట్లాడుతూ రేషన్ షాపుల కుదింపు విషయం ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడ జిల్లాలో ఈ విధానంపై ప్రయోగాలు జరుగుతున్నాయని, అక్కడ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ అధికారులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి కూలీ రేట్ల పెంపుదల చేయడం జరుగుతుందని, కానీ అగ్రిమెంట్ పూర్తై ఆరు నెలలు అయినప్పటికి ఇప్పటి వరకు కూలీ రేట్ల అగ్రిమెంట్ పూర్తి చేయలేదన్నారు. కార్మికులకు సౌకర్యాలను కల్పించడంలో మీనమేషాలు లెక్కించడం సరికాదని అన్నారు. కూలీ రేట్లు పెంచి, పనిభద్రత కల్పించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## ప్రశ్నపత్రం లీక్ ఛానెళ్లపై టెలిగ్రాం కొరడా

**న్యూఢిల్లీ:** నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా... దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామైన టెలిగ్రాం స్పందించింది. పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు ఓ జాతీయ మీడియాకు వెల్లడించింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారం వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడించింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు.

యూజీసీ నెట్ అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీ ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

## వీఆర్‌ఏలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### మంత్రి లోకేశ్‌కు సంఘ నేతల వినతి

**విశాలాంధ్ర-విజయవాడ:** రాష్ట్రంలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ)లను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రి నారా లోకేశ్‌కు వీఆర్‌ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులైన వీఆర్‌ఏల సమస్యలపై బృందంతో కలిసి మంత్రి లోకేశ్‌ను శనివారం ఆయన నివాసంలో కలిశారు. పార్ట్ టైం వేతనం చాలక ఇంటిల్లిపాది పస్తులతో గడపాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తమను నాల్గో ఉద్యోగులుగా గుర్తిస్తారని గంపెడాశతో వీఆర్‌ఏలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్‌తో కలిసి సమస్యలను వివరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర కార్యదర్శి టి. నాగాంజనేయులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటికి బీసీ ఉద్యోగుల సంఘం సన్మానం

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సన్మానించింది. రాష్ట్ర సచివాలయంలో మంత్రి గొట్టిపాటిని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు అధ్వర్యంలో నేతలు కలిసి శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ బలోపేతానికి ఉద్యోగులంతా కృషి చేయాలని కోరారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ కోసెట్టి అప్పారావు, ఈపీడీసీఎల్ అధ్యక్షుడు కె.సాయిబాబా, ఎన్.పాపారావు, బి.నరసింహమూర్తి, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసిన శంకర్రావు పాల్గొన్నారు.

## అయోధ్య పూజారి లక్ష్మీకాంత్ దీక్షిత్ మృతి

**లక్నో:** అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన... శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే, ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోదీ... కాశీ విశ్వనాథ్ ధామ్, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు.

## బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన

**పాట్నా:** కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న ఓ వంతెన ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన బీహార్‌లో శనివారం చోటుచేసుకుంది. ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ వారంలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. బీహార్‌లోని సివాన్ జిల్లా గండక్ కాలువపై ఉన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలోని పటేఢి బజార్ మార్కెట్‌ను, దర్భంగాలోని రామ్‌గఢ్ పంచాయతీతో కలుపుతోంది. ఈ వంతెనపై నుంచి ప్రతిరోజూ వందల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా శనివారం ఉదయం ఇది భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ వంతెన దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిందని, దీని నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్లే కూలిపోయిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంతెన కుప్పకూలడంతో గండక్ కాలువ మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు పొరుగు గ్రామాలకు వెళ్లడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. బీహార్‌లోని అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో రెండు వంతెనలు కూలిపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తగా 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

- దస్త్రంపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి తొలి సంతకం
- సౌరవిద్యుత్‌పై రెండో సంతకం
- ఇంటింటికీ మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్‌పై మూడో సంతకం
- బాధ్యతల స్వీకరణ రోజే మంత్రి మూడు సంతకాలు



**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** కొత్తగా 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసే దస్త్రంపై రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తొలి సంతకం చేశారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆయన శనివారం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిన దస్త్రంపై రెండో సంతకం చేశారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద ఇంటింటికీ మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు మంత్రిగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తానని మంత్రి చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమేగాక తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని విమర్శించారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఒంగోల్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్రలో పని చేస్తున్న ఐదుగురు ఉత్తమ జర్నలిస్టులను కూనంనేని సాంబశివరావు, కె.రామకృష్ణ విశాలాంధ్ర విజ్ఞాన సమితి యాజమాన్యం తరపున ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్టుల వివరాలు... ఎస్.ఎస్.భాస్కర్ (విజయవాడ సెంట్రల్ డెస్క్), ఎన్‌వీ రమణ (మార్కాపురం), ఎస్వీఎస్ ప్రసాద్ (లింగపాలెం), ఆజాద్ (వినుకొండ), రాఘవరావు (ధర్మవరం).

## చిదంబరం మృతి నారాయణ సంతాపం

న్యూఢిల్లీ: సీపీఐ వార పత్రిక న్యూయేజ్‌లో జర్నలిస్టుగా పనిచేసిన కామ్రేడ్ చిదంబరం శనివారం మృతిచెందారు. చిదంబరం మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. చిదంబరం తనకు మంచి మిత్రుడని, నిబద్ధత గల కామ్రేడ్ అని తెలిపారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# వ్యాపార లక్ష్యం రూ.8 వేల కోట్లు

### విశాఖ సహకార బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు

విశాలాంధ్ర-విశాఖ: విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో వ్యాపార లక్ష్యాన్ని రూ.8వేల కోట్లుగా నిర్ణయించామని చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు వెల్లడించారు. విశాఖ ద్వారకానగర్ ఐదో లైనులోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.7,350 కోట్ల మైలురాయిని అధిగమించి తాజా లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 2023-24 నాటికి 1,04,865 మంది సభ్యులు, రూ.352.61 కోట్ల షేరుధనంతో దేశంలోనే అతి పెద్ద సహకార అర్బన్ బ్యాంకుల సరసన నిలిచామన్నారు. 108 ఏళ్లుగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. దేశంలోని నాన్ షెడ్యూల్డ్ సహకార బ్యాంకుల్లో అతి పెద్ద బ్యాంకుగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉందని, సహకార సూత్రాలను త్రికరణశుద్ధిగా పాటించడంలో ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. దేశంలో 1,502 పట్టణ సహకార బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. బ్యాంకు సభ్యులకు రూ.లక్ష వరకు ఉచిత జీవితబీమా ఉందన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించిన రుణ గ్రహీతలకు 4శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2,596 మందికి రూ.5.51 కోట్ల మేరకు సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. 108వ వార్షిక మహాసభ నిర్ణయం మేరకు రూ.33.56 కోట్లను సభ్యులకు వారి షేరు ధనంపై డివిడెండ్‌గా చెల్లించినట్లు తెలిపారు. కొత్తగా ఐదు శాఖలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈనెల 20న షీలానగర్‌లో 51వ బ్రాంచి ప్రారంభించినట్లు వెల్లడించారు. చిత్తూరు, బాపట్ల, నరసరావుపేట, తాడేపల్లిగూడెంలో మరో నాలుగు శాఖలు ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంకుకు 14 చోట్ల సొంత భవనాలను సమకూర్చుకున్నామన్నారు. గోపాలపట్నం, గాజువాక శాఖలకు సొంత భవన నిర్మాణానికి స్థలాలను కొనుగోలు చేయగా, చోడవరం శాఖ కోసం భవనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి షెడ్యూల్డ్ హోదా రాగలదని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇంటి నిర్మాణం, రిపేర్లు, వాహన కొనుగోలు, వివాహాలు, చదువుకు, చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపార నిమిత్తం రుణాలు ఇస్తున్నామన్నారు. డైలీ డిపాజిట్ పథకం అమలులో ఉందన్నారు. గతేడాది కాలంలో కోటికిపైగా డిజిటల్ కార్యకలాపాల ద్వారా రూ.5,714 కోట్ల టర్నోవర్ జరిగిందన్నారు. మొత్తం 50 శాఖలలో మహాజన సభలు జరిగాయని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.87.79 కోట్ల లాభం సాధించినట్లు తెలిపారు. డిపాజిట్లు రూ.4148 కోట్లు, రుణాలు రూ.3199 కోట్లు ఇచ్చామని తెలిపారు. 2023-24లో రూ.24.75 కోట్లు ప్రభుత్వానికి ఆదాయ పన్ను చెల్లించిన అనంతరం బ్యాంకు రూ.87.79 కోట్లు నికర లాభం ఆర్జించినట్లు చెప్పారు. సమావేశంలో డైరెక్టర్లు మానం ఆంజనేయులు, జేవీ సత్యనారాయణ మూర్తి, స్టాలిన్, ఉప్పలపాటి పార్వతీదేవి, సీఏ వీరఘంట చంద్రశేఖర్, కామరాజు, జనార్దనరావు, చెరువు ఆదినారాయణశాస్త్రి, రమణారావు, కోటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణారావు, సీఈఓపీవీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## 'నర్మద' నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

### ప్రధాని మోదీకి సీపీఐ ఎంపీ వినయ్ విశ్వం లేఖ



న్యూఢిల్లీ: సర్దార్ సరోవర్ డ్యామ్ ప్రాజెక్టు కారణంగా నర్మదా లోయలోని నిర్వాసితులకు పునరావాసాన్ని తక్షణమే కల్పించాలని కోరుతూ సీపీఐ ఎంపీ వినయ్ విశ్వం శనివారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల వారికి పునరావాసాన్ని డిమాండ్ చేస్తూ ఐదు రోజులుగా నిరాహార దీక్షను పర్యావరణ, సామాజిక న్యాయ కార్యకర్త మేధా పాట్కర్ చేస్తున్నట్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. నిర్వాసితుల్లో దళితులు, గిరిజనులు ఉన్నట్లు తెలిపారు. దీక్ష క్రమంలో మేధా పాట్కర్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు వెల్లడించారు. 2017లో సర్దార్ సరోవ్ డ్యామ్‌ను ప్రారంభించారు. ఏడళ్లు గడిచినా నర్మదా లోయలోని వేలాది మంది నిర్వాసితుల కష్టాలు తీరలేదు. ఆరు నెలల ముందే నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని పునరావాస ట్రిబ్యునల్ పేర్కొందని గుర్తుచేశారు. దశాబ్దాలుగా నర్మదా లోయ వాసులు తమ పునరావాస హక్కు కోసం మేధా పాట్కార్ నేతృత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నిర్వాసిత వర్గాలకు పునరావాసాన్ని కల్పించాలని సర్వోన్నత న్యాయస్థానం, ట్రిబ్యునల్, నర్మదా అభివృద్ధి యంత్రాంగం ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. సమాజంలోని అణగారినవర్గాలకు చెందిన నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదన్నారు. తక్షణమే వారికి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని ప్రధానికి రాసిన లేఖలో వినయ్ విశ్వం కోరారు.

## చిరు వ్యాపారులకు మేలు

### జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయాలపై నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: చిరు వ్యాపారులకు మేలు కలిగేలా జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయాలు తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'జీఎస్టీ గత సమావేశం అక్టోబరులో జరిగింది. అజెండా విషయాలపై మరోసారి సమావేశం అవుతాం. ఎన్నికల కోడ్ కారణంగా చాలా రోజులుగా జీఎస్టీ కౌన్సిల్ భేటీ జరగలేదు. జీఎస్టీ మండలిలో అనేక విషయాలు చర్చించాం. ఆగస్టు చివరి వారం మళ్లీ సమావేశం అవుతాం. పన్నులు కట్టేవారి కోసం అనేక అనుకూల నిర్ణయాలు తీసుకున్నాం. జీఎస్టీ సెక్షన్ 73 కింద డిమాండ్ నోటీసులు ఇచ్చాం. వచ్చే ఏడాది మార్చిలోగా పన్ను కట్టేవారికి మినహాయింపులు ఇస్తాం. జీఎస్టీపై ట్రిబ్యునళ్లు, కోర్టులకు వెళ్లే ట్రాన్సాక్షన్ పరిమితి పెంచాం. చిన్న వ్యాపారులకు మేలు కలిగేలా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలున్నాయి. జరిమానాలపై విధిస్తున్న వడ్డీని ఎత్తివేయాలనే ప్రతిపాదనలు వచ్చాయి. సీజీఎస్టీ చట్టంలో సవరణలకు జీఎస్టీ కౌన్సిల్ ప్రతిపాదించింది. జీఎస్టీ కట్టేందుకు చివరితేదీ గడువు పొడిగించాం. ఈ నిర్ణయాలతో వర్తకులు, ఎంఎస్ఎంఈలకు లబ్ధి చేకూరుతుంది. ఇన్‌పుట్ క్రెడిట్ ట్యాక్స్ విషయంలో మార్పులు చేయాలని నిర్ణయించాం. అక్రమాలు జరగకుండా ఆధార్ అథెంటిఫికేషన్ తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అని ఆర్థిక మంత్రి తెలిపారు. విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాల్లో కాకుండా బయట ఉంటున్న వాళ్లకు నెలకు రూ.20 వేల వరకు జీఎస్టీ నుంచి మినహాయింపు. అన్ని రకాల సోలార్ కుక్కర్‌లపై 12 శాతం జీఎస్టీ. రైల్వే ప్లాట్‌ఫారం టికెట్లు, వెయిటింగ్ రూమ్, క్లోక్ రూమ్, బ్యాటరీ కారు సేవలపై జీఎస్టీ తొలగింపు. స్టీల్, ఇనుము, అల్యూమినియంతో తయారు చేసే పాల క్యాన్లపై 12 శాతం జీఎస్టీ. అన్ని కార్టన్ బాక్సులు, స్ప్రింకర్లపైన జీఎస్టీ 12 శాతానికి తగ్గింపు.

# సముచిత ఎంఎస్‌పీ కల్పించాల్సిందే

- మరో ఆందోళనకు ఎస్‌కేఎం పిలుపు
- 10న సర్వసభ్య సమావేశంలో కార్యాచరణపై నిర్ణయం

న్యూఢిల్లీ: లాభసాటిగా లేని మద్దతు ధరలు ప్రకటిస్తూ రైతులను మోదీ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) విమర్శించింది. పంటలకు సముచిత ఎంఎస్‌పీ కోసం మరోమారు ఆందోళన బాట పట్టబోతున్నట్లు ప్రకటించింది. జులై 10న జరగబోయే సర్వసభ్య సమావేశంలో ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను నిర్ణయిస్తామని శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైతు నేతలు హనన్ మొల్లా, అవిక్ సాహా, పి.కృష్ణప్రసాద్, బల్బీర్ సింగ్ రాజేవాలా, పురుషోత్తం శర్మ, రవీందర్ సింగ్ పాటియాలా తెలిపారు. దేశీయ, విదేశీ గుత్తాధిపత్యాన్ని ఆదుకునేందుకు తక్కువ మద్దతు ధరను కేంద్రం ప్రకటించిందని, మద్దతు ధరలకు చట్టపరమైన రక్షణ కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్పొరేట్ల కోసం రైతులను మోదీ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. 14 పంటలకు ప్రకటించిన మద్దతు ధరల పెరుగుదల వార్షిక ఆహార ద్రవ్యోల్బణం రేటులో సగమేనని తెలిపారు. వ్యవసాయ ఖర్చులు, జీవన వ్యయం పెరగడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 40శాతంగా ఉన్న కౌలు రైతులకు మద్దతు ధర లేదా ప్రధానమంత్రి కిసాన్ నిధిగానీ అందడం లేదని తెలిపారు. వరికి మద్దతు ధర పెంపు రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదన్నారు. 'ప్రధానమంత్రి రైతులకు ప్రాధాన్యత ఇస్తున్నారని నిసిగ్గుగా ప్రచారం సాగుతోంది. చౌక ఉత్పత్తుల కోసం భారత వ్యవసాయ విపణుల కోసం పోటీ పడుతున్న కార్పొరేట్లకు, విదేశీ దోపిడీదారులకు లబ్ధి చేకూర్చేందుకు ఇదంతా...' అని కేంద్రప్రభుత్వ తీరును విమర్శించింది. 14 పంటలకు మద్దతు ధర పెంచుతున్నట్లు బుధవారం ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎస్‌కేఎం మరోమారు ఆందోళనకు పిలుపునిచ్చింది. కంటితుడుపు చర్యలు మానుకొని సముచిత ఎంఎస్‌పీ ఇవ్వాలని, దానికి చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. సర్వసభ్య సమావేశం తర్వాత ఆందోళన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని విలేకరులతో రైతు నేతలు తెలిపారు.

## పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే రూ.కోటి జరిమానా

న్యూఢిల్లీ: నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకులపై దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో పరీక్షల్లో అక్రమాల కట్టడికి ఉద్దేశించిన చట్టాన్ని కేంద్రప్రభుత్వం నోటిపై చేసింది. ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు నెలల కిందటే ఆమోదముద్ర వేయగా... కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిపై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నది. నెట్, యూజీసీ పేపర్ లీకుల నేపథ్యంలో ఈ చట్టాన్ని నోటిపై చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ చట్టాన్ని ఎప్పుడు అమలు చేస్తారని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రశ్నించిన మరుసటి రోజే దీనిపై నోటిఫికేషన్ వెలువడటం గమనార్హం. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను లోక్‌సభ ఫిబ్రవరి 6న ఆమోదించగా, 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్, ఎన్టీఏ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలు నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

## ఆ పదవికి ముగ్గురు ఎంపీల తిరస్కృతి!

న్యూఢిల్లీ: ప్రోటెం స్పీకర్ నియామకంపై అభ్యంతరాల క్రమంలో ఆయన సహాయం కోసం ఏర్పాటు చేసే చైర్‌పర్సన్‌ల ప్యానల్‌లో ఉండేందుకు ముగ్గురు విపక్ష ఎంపీలు నిరాకరించబోతున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. ప్రోటెం స్పీకర్‌గా భర్తృహరి మహతబ్ నియామకాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న క్రమంలో ఈ పరిణామానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఒడిశాలోని కటక్‌కు చెందిన బీజేపీ నేత భర్తృహరిని లోక్‌సభ ప్రిసైడింగ్ అధికారిగా రాష్ట్రపతి ముర్ము నియమించారు. ఈనెల 26న స్పీకర్ ఎన్నిక జరిగేంత వరకు ఆయన సభాపతిగా ఉంటారు. లోక్‌సభ కొలువుదీరే క్రమంలో నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం దృష్ట్యా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నిర్వహణలో ప్రోటెం స్పీకర్‌కు సహకరించే చైర్‌పర్సన్‌ల ప్యానల్‌లో కాంగ్రెస్ నేత కె.సురేశ్, సుదీప్ బందోపాధ్యాయ (టీఎంసీ), టీఆర్ బాలు (డీఎంకే)తో పాటు బీజేపీ నేతలు రాధామోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే ఉన్నారు. సీనియర్ నేత కె.సురేశ్‌ను కాదని భర్తృహరిని ప్రోటెం స్పీకర్‌గా నియమించడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. లోక్‌సభ దీర్ఘకాల సభ్యుడిగా ఉన్నందునే ఈ పదవికి భర్తృహరి నియమితులైనట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.

## ఉద్యోగాల ఎరతో 150 మందిపై అఘాయిత్యం

పాట్నా: బీహార్‌లో దారుణ ఉదంతం వెలుగుచూసింది. ఉద్యోగాలిస్తామని ఆశచూపి 150 మంది మహిళలను రప్పించి... వారిని బంధించి కొన్ని నెలలుగా లైంగిక దాడి చేస్తున్న కంపెనీ నిర్వాహకుల దారుణం బయటపడింది. డీబీఆర్ నెట్‌వర్క్ పేరుతో వారు సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇచ్చేవారు. కాల్‌సెంటర్‌కు మహిళా ఏజెంట్లు కావాలని ప్రకటించేవారు. అది నమ్మి ఇళ్ల నుంచి ఉద్యోగాల కోసం వచ్చిన మహిళలను ఒక రూములో బంధించి వారిపై నెలల తరబడి లైంగిక దాడి చేసేవారు. ఎవరికైనా చెబితే అంతుచూస్తామని బెదిరించే వారు. ఇలా 150 మంది మహిళలను వీరు బందీలుగా చేసి అకృత్యాలకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు.

## టీడీపీ పార్లమెంటరీ నేతగా కృష్ణదేవరాయలు?

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేతగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేరు ఖరారైనట్టు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ తొలిసారి సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సమావేశానికి తెలుగుదేశం ఎంపీలు, సీనియర్ నేతలు, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఇప్పటికే కేంద్ర మంత్రులుగా రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. దీంతో లోక్‌సభలో పార్టీ నేతగా శ్రీకృష్ణదేవరాయలును ఎంపిక చేశారు. ఈసారి లోక్‌సభలో తెలుగుదేశం పార్టీకి 16 మంది ఎంపీల బలం ఉంది. ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే లోక్‌సభ సమావేశాల్లో అనుసరించాల్సిన వైఖరి, లేవనెత్తాల్సిన అంశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ నిధులు సాధించేలా ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నాకు ఓటేయలేదు... మీకు గడ్డు రోజులే

### ఓటర్లకు బీజేపీ ఎంపీ బెదిరింపులు

న్యూఢిల్లీ: 'యాదవులు, ముస్లింలు నాకు ఓటేయలేదు. వారి కోసం పనిచేయను' అంటూ జేడీయూ ఎంపీ దేవేశ్ చంద్ర ఠాకూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కాగా... తాజాగా అండమాన్ నికోబార్ బీజేపీ ఎంపీ విష్ణుపాద రాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. నికోబార్ ప్రజలు తనకు ఓటేయలేదని, వారికి గడ్డురోజులు మొదలైనట్టేనని రాయ్ బెదిరింపులకు దిగారు. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగిన మరునాడు ఎంపీ ఈ వ్యాఖ్యలు చేయగా, ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా వైరల్ అయింది. 'నికోబార్ పేరుతో మీరు డబ్బులు తీసుకుంటారు. మందు తాగుతారు. ఓట్లు మాత్రం వేయరు. జాగ్రత్త... మీకు గడ్డురోజులు ప్రారంభమైనట్టే. మీ భవిష్యత్తు ఎంతమాత్రం ఆశాజనకంగా ఉండదు' అంటూ ఆయన ఓటర్లను హెచ్చరించారు

## 50 ఏళ్ల వడ్డీ రహిత రుణాలు తీసుకోండి

న్యూఢిల్లీ: రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి కేంద్రం మద్దతు ఎప్పుడూ ఉంటుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ముందస్తు బడ్జెట్ సన్నాహక సమావేశాలలో భాగంగా వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులతో దిల్లీలో ఆమె శనివారం భేటీ అయ్యారు. 2024-25 బడ్జెట్ రూపకల్పనపై వారి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ సకాలంలో జీఎస్టీ బకాయిల చెల్లింపు, పన్నుల పంపిణీ ద్వారా రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. వివిధ సంస్కరణలు చేపట్టేందుకు వీలుగా కేంద్రం అందజేస్తున్న 50 ఏళ్ల వడ్డీ రహిత రుణాలను అన్ని రాష్ట్రాలు వినియోగించుకోవాలని సీతారామన్ కోరారు. అయితే, ఈ పథకం ద్వారా అందిన మొత్తాన్ని పౌర కేంద్రీకృత ప్రాజెక్టుల కోసం వినియోగించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. అయా షరతులకు కట్టుబడి రాష్ట్రాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' పేరిట కేంద్రం ఈ ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. కోవిడ్ అనంతరం రాష్ట్రాలు తమ మూలధన వ్యయాలు పెంచాలన్న ఉద్దేశంతో 2020-21 సంవత్సరంలో ఈ పథకాన్ని తొలుత ప్రవేశపెట్టింది. దీని ద్వారా 50 ఏళ్లకుగాను వడ్డీలేని రుణాలను రాష్ట్రాలకు అందిస్తారు. ఈ మొత్తాన్ని విద్య, వైద్యం, నీటి పారుదల, మంచినీటి సరఫరా, విద్యుత్, రహదారులు వంటి వాటి కోసం వినియోగించుకోవచ్చు. సమావేశంలో 2024-25 బడ్జెట్‌కు సంబంధించి కొంతమంది మంత్రులు తమ అభిప్రాయాలను కేంద్రమంత్రితో పంచుకున్నారు. రాజస్థాన్‌లోని ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్ట్, జల్ జీవన్ మిషన్, జాతీయ రాహదారులు, రైల్వే లైన్ల ఏర్పాటుకి రాబోయే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెంచాలని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి దియా కుమారి కోరారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.